తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
30 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 194
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు

- 13 ఏండ్లలో 18 లక్షల మంది ఇండియన్స్‌ది ఇదే దారి
- 135 దేశాల జాతీయతను పొందిన వైనం
- జాబితాలో పాక్, బంగ్లా, శ్రీలంక, నేపాల్, నమీబియాలు కూడా : కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీతరంగాలు
గత 13 ఏండ్లలో 18 లక్షల మందికి పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. 135 దేశాల జాతీయతను పొందారు. రాజ్యసభలో ప్రభుత్వ గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. ఈ గణాంకాల ప్రకారం.. పౌరసత్వం కోసం భారతీయులు ఎంచుకున్న దేశాల -మిగతా 3 లో

## సంక్రాంతి తర్వాత రైతు
# భరోసా

### కసరత్తు ప్రారంభించిన మంత్రివర్గ ఉప సంఘం

- రైతు భరోసాను రైతుల ఖాతాల్లో వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72,659 కోట్లు
- రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ అంకెలు తెలియజేస్తాయి
- ఎన్నికల హామీకి సర్కారు కట్టుబడి ఉంది మల్లు భట్టి విక్రమార్క



హైదరాబాద్‌తరంగాలు
సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసాను రైతుల ఖాతాల్లో వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో అందుకు సంబంధించిన విధి, విధానాలపై మంత్రివర్గ ఉపసంఘం భట్టి అధ్యక్షతన సమావేశమైంది. రైతు భరోసా విధి, విధానాల కోసం రెండు గంటల పాటు ఉపసంఘం చర్చించింది. సమావేశంలో -మిగతా 3 లో



## అక్కినేని వల్లే తెలుగు సినిమా మరో స్థాయికి

- నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు చక్కగా చూపించేవారు.
- మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీతరంగాలు
అక్కినేని వల్లే తెలుగు సినిమా మరో స్థాయికి.. మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీన్యూఢిల్లీ: 'మన్‌కీ బాత్' కార్యక్రమం 117వ ఎపిసోడ్‌లో ప్రధాని మోడీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు చేసిన క ృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరోస్థాయికి తీసుకువెళ్లారని -మిగతా 3 లో



## నేడు ప్రత్యేక అసెంబ్లీ

-శాసనసభలో మన్మోహన్‌సింగ్‌కు సంతాపం కేసీఆర్ హాజరు?

తరంగాలు-హైదరాబాద్
మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం తెలిపేందుకు శాసనసభ ప్రత్యేకంగా సమావేశమవుతున్నది. సోమవారం ఉదయం పది గంటలకు ప్రారంభమవుతున్న సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశ పెట్టనున్నారు.శాసనసభకు మాజీ ముఖ్యమంత్రి, -మిగతా 3 లో



## పీఎస్ఎల్వీ సీ-60 ప్రయోగానికి కౌంట్‌డౌన్

సూళ్లూరుపేటతరంగాలు
సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లేందుకు పీఎస్ఎల్‌వీ-సీ60 కౌంట్ డౌన్ ప్రక్రియ ప్రారంభమైంది. వాహకనౌక అనుసంధానం పూర్తయిన తర్వాత వివిధ పరీక్షలు నిర్వహించారు. వాహకనౌకలోని అన్ని దశలు పనిచేస్తున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. పీఎస్ఎల్‌వీ ప్రయోగానికి 25 గంటలపాటు కౌంట్‌డౌన్ నిర్వహించేలా శాస్త్రవేత్తలు -మిగతా 3 లో



## 179 మంది
# సజీవ దహనం

- దక్షిణ కొరియాలో ఘోర విమాన ప్రమాదం
- సాంకేతిక వైఫల్యంతో అదుపు తప్పిన పాసింజర్ ఫ్లైట్
- రక్షణ గోడను ఢీకొట్టి మంటల్లో చిక్కుకొని దగ్ధం
- థాయ్‌ల్యాండ్ నుంచి 181 మందితో బయలుదేరిన విమానం
- ల్యాండింగ్ గేర్ వైఫల్యమే కారణం?

న్యూఢిల్లీ:తరంగాలు
ఇటీవలి కజకిస్థాన్‌లో విమాన ప్రమాదం ఘటన మరవకముందే దక్షిణ కొరియాలో మరొక దారుణం చోటు చేసుకున్నది. థాయ్‌ల్యాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి 181 మందితో బయలు దేరిన విమానం.. -మిగతా 3 లో



## గంటకు 450 కిలోమీటర్లు..

- అత్యాధునిక రైలును ఆవిష్కరించిన చైనా

బీజింగ్‌తరంగాలు
చైనా వరుసగా ఆవిష్కరణలను ప్రపంచానికి చూపిస్తోంది. తాజాగా గంటకు అత్యధికంగా 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల బుల్లెట్ రైలును పరిచయం చేసింది. దీని సీఆర్450గా వ్యవహరిస్తోంది. ఆదివారం బీజింగ్‌లో పరీక్షించారు. గంటకు 400 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ రైల్ డిజైన్ చాలా నాజుగ్గా, బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంటుందని చైనా రైల్వే వెల్లడించింది. -మిగతా 3 లో

## 'ఢిల్లీలో ఆపరేషన్ లోటస్'

- బీజేపీపై కేజ్రీవాల్ విమర్శలు



న్యూఢిల్లీ తరంగాలు
ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బీజేపీపై విరుచుకుపడ్డారు. ఓటర్ల జాబితాలో ఆ పార్టీ అవకతవకలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు (ఆపరేషన్ లోటస్) కుట్ర -మిగతా 3 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# యమునా నదిలో మన్మోహన్ సింగ్ అస్థికల నిమజ్జనం



**న్యూఢిల్లీ తరంగాలు**

మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అస్థికలను ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం యమునా నదిలో నిమజ్జనం చేశారు. మజ్ను కాతిలా గురుద్వారా సమీపంలో అస్త్ఘాట్‌లో సిక్కు సంప్రదాయాల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ముందుగా మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు జరిగిన నిగంబోధ్ శశ్మాన వాటిక నుంచి అస్థికలను కుటుంబ సభ్యులు సేకరించారు. తరువాత అస్త్ఘాట్‌కు వెళ్లారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్ భార్య గురుశరణ్ కౌర్, ముగ్గురు కుమార్తెలు ఉపిందర్ సింగ్, దమన్ సింగ్, అమృత్‌సింగ్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, సిక్కు అచారాల ప్రకారం మోతీలాల్ నెహ్రూ మార్గ్‌లోని మన్మోహన్ సింగ్ నివాసం వద్ద బుధవారం 'అఖండ్ పథ్'ను నిర్వహించనున్నారు. శుక్రవారం రాకబ్ గంజ్ గురుద్వారా వద్ద 'భోగ్', 'అంతిమ్ అర్దాస్' నిర్వహించనున్నారు. 26న 92 ఏండ్ల మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.

# ఉత్తర కొరియా కొత్త ప్రధానిగా పాక్ థే-సాంగ్



**ప్యాంగ్‌యాంగ్:తరంగాలు**

ఉత్తర కొరియా (డీపీఆర్‌కె) కొత్త ప్రధానిగాపాక్ థే-సాంగ్‌ను పాలక పార్టీ నియమించినట్లు కొరియన్ అధికారిక వారా సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) ఆదివారం తెలిపింది. 23 నుంచి 27 వరకు ప్యోంగ్యాంగ్‌లో జరిగిన ఎనిమిదవ సెంట్రల్ కమిటీ పదకొండవ ప్లీనరీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు సమావేశం అనంతరం విడుదలజేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. పాక్ థే పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా కూడా ఉన్నారు. ఆయనతోబాటు విదేశాంగ మంత్రి చోరు సోన్ హుయిని కూడా పొలిట్‌బ్యూరో లోకి తీసుకున్నారు.

# ఏపీ నూతన సీఎస్ కె.విజయానంద్

**-ఉత్తర్వులు జారీ**

**అమరావతి తరంగాలు**




ఏపీ ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న నీరబ్ కుమార్ ప్రసాద్ పదవీకాలం ఈనెలాఖరుతో ముగియనున్నది. దీంతో నూతన సీఎస్‌గా విజయానంద్‌ను ప్రభుత్వం ఎంపిక చేసిఏంది. మంగళవారం మధ్యాహ్నం ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. కె.విజయానంద్ ప్రస్తుతం ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. వచ్చే ఏడాది నవంబరు నెలాఖరున ఆయన పదవీ విరమణ చేయనున్నారు.

# ఉత్తర గాజాలోని ఆస్పత్రిపై ఇజ్రాయెల్ దాడి

**తరంగాలు-హైదరాబాద్**

ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఉత్తర గాజాలోని కమల్ అద్వాన్ ఆస్పత్రిపై దాడి చేశాయి. గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఇజ్రాయెల్ దళాలు ఆస్పత్రిని లక్ష్యంగా చేసుకుని రోగులను అక్కడి నుంచి ఖాళీ చేయమని ఆదేశించాయి. ప్రత్యక్ష సాక్షుల ప్రకారం.. ఇజ్రాయెల్ సైనికులు ఆస్పత్రి సిబ్బందిని, రోగులను వారి దుస్తులు తీసివేయమని హుకుం జారీచేశారు. ఇజ్రాయెల్ బలగాల దాడిలో ఆస్పత్రిలోని కొన్ని భాగాలు నాశనమయ్యాయి. ఆస్పత్రి సర్జికల్ విభాగాలు, ల్యాబొరేటరీలు, ఎమర్జెన్సీ యూనిట్ మొత్తం కాలిపోయాయని ఆస్పత్రి అధికారులు చెప్పారు. దాంతో ఆస్పత్రిలో సేవలు నిలిచిపోయాయి. ఈ దాడి ప్రజల ఆరోగ్య సంరక్షణను తీవ్రంగా ప్రభావితం చేసింది. అయితే %×ఐఖ%‌ ఈ ఆరోపణలను ఖండించింది. కమల్ అద్వాన్ ఆస్పత్రి హమాస్ గ్రూపు స్థావరంగా ఉపయోగించబడుతోందని, అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొంది. నిఘా వేసిన తర్వాతే చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే ఈ దాడికి, అగ్నిప్రమాదానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేసింది

# కన్హా శాంతివనంలో సీఎం రేవంత్‌రెడ్డి

**-విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్ గురించి ఆరా**



**హైదరాబాద్‌తరంగాలు**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా గ్రామంలోని కన్హా శాంతి వనంను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆదివారం సందర్శించారు. ఇక్కడ చిన్నారులు, విద్యార్థులకు అందించే సాఫ్ట్ స్కిల్స్‌కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కళ్లకు గంతలు కట్టుకుని రంగులను గుర్తించడం, పదాలను చదవడం వంటి స్కిల్స్‌ను అక్కడి విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారిని సీఎం అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్సియల్ స్కూల్స్‌లోనూ ఇలాంటి ఆహ్లాదకరమైన నైపుణ్యాలు ఉండాలనీ, దానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం కన్హా శాంతివనం ఆవరణలోని ట్రీ కన్జర్వేషన్ సెంటర్‌ను సందర్శించారు. వివిధ రకాల వంగడాల అభివృద్ధి, మొక్కల పెంపకానికి సంబంధించిన పద్ధతులను శాంతి వనం నిర్వాహకులు వివరించారు. ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెయిన్ ఫారెస్ట్‌ను సీఎం సందర్శించారు. ధ్యానకేంద్రం వద్ద మొక్కను నాటారు. ధ్యానకేంద్రాన్ని సందర్శించారు. అనంతరం కన్హా శాంతివనం వ్యవస్థాపకులు దాజీతో సీఎం బేటీ అయ్యారు. అక్కడ నిర్వహించే కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం వెంట సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, శ్రీనివాసరాజు, ఎమ్మెల్యేలు వీర్లవల్లి శంకరయ్య, కాలే యాదయ్య తదితరులు ఉన్నారు.

**సర్కారు కల సాకారమవుతోంది : సీఎం ట్వీట్**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రైజింగ్ తెలంగాణ కల సాకారమవుతున్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) సాధనలో రాష్ట్రం గర్వించదగిన వృద్ధిని సాధించిందనీ, ప్రమాణ స్వీకారం చేసిన మొదటి నెల నుండే దావోస్, అమెరికా, దక్షిణ కొరియా వంటి దేశాల్లో పర్యటించి పెట్టుబడుల సాధన కోసం చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. విదేశీ పెట్టుబడుల్లో 2023 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మాసం వరకు పోల్చితే, 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు అద్భుత లక్ష్యాలు సాధించామన్నారు. ఈ కాలంలో రూ.12,864 కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల సాధనతో 33 శాతం వృద్ధిని నమోదు చేశామనీ, రాష్ట్రంలో యువత ఉపాధి, ఉద్యోగ కల్పనకు ప్రజా ప్రభుత్వం బలమైన సంకల్పంతో పని చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. ఈ పురోగతి సాధనలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# కృత్రిమ మేధస్సుతో మానవాళి వినాశనమే

**-గాడ్ ఫాదర్ ఆఫ్ ఏఐ'**



**తరంగాలు**

కృత్రిమ మేధస్సు మూడు దశాబ్దాలలోపు మానవాళి వినాశనానికి దారితీయవచ్చు. దీని సంభావ్యత 20శాతం వరకు ఉంటుందని ఏఐలో మార్గదర్శక వ్యక్తి, 2024 భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత జాఫ్రీ హింటన్ అన్నారు. ఇది కేవలం ఒక సంవత్సరం క్రితం ఆయన అంచనా వేసిన 10శాతం ప్రమాదం నుంచి పెరుగుదలను సూచిస్తుంది. గురువారం బీబీసీ రేడియో 4లో జరిగిన ఇంటర్వ్యూలో హింటన్‌ను ఏఐ అపోకలిప్స్ పదిలో ఒక అవకాశం గురించి గతంలో అంచనా వేసినప్పటి నుంచి ఏదైనా మారిందా అని అడిగారు. ట్యూరింగ్ అవార్డు గెలుచుకున్న శాస్త్రవేత్త, "నిజంగా కాదు, 10 నుంచి 20శాతం" అని ప్రతిస్పందించారు. దీని వలన షో అతిథి ఎడిటర్, మాజీ ఛాన్సలర్ సాజిద్ జావిద్, "మీరు పైకి వెళ్తున్నారు" అని హాస్యంగా అన్నారు. గత సంవత్సరం గూగుల్ నుంచి నిష్క్రమించిన కంప్యూటర్ శాస్త్రవేత్త ఇలా స్పందించారు "ఏదైనా ఉంటే మీరు చూడండి. మనం ఇంతకు ముందు ఎప్పుడూ మనకంటే తెలివైన విషయాలతో వ్యవహరించాల్సిన అవసరం లేదు." ఈ సంవత్సరం ఏఐకి చేసిన కృషికి భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్న బ్రిటిష్-కెనడియన్ శాస్త్రవేత్త, అధునాతన ఏఐ వ్యవస్థలను నియంత్రించడంలో ఉన్న సవాళ్లను హైలైట్ చేశారు. "తక్కువ తెలివిగల విషయం ద్వారా నియంత్రించబడుతున్న మరింత తెలివైన విషయం గురించి మీకు ఎన్ని ఉదాహరణలు తెలుసు? %ొ% శిశువు తల్లిని నియంత్రించడానికి పరిణామం చాలా కృషి చేసింది. కానీ అది నాకు తెలిసిన ఏకైక ఉదాహరణ" అని 'ఏఐ గాడ్‌ఫాదర్' హింటన్ అన్నారు. "మిమ్మల్ని, మూడు సంవత్సరాల పిల్లవాడిలా ఊహించుకోండి. మనం మూడు సంవత్సరాల పిల్లవాడిగా అవుతాము" అని ఆయన సూచించారు. అది "ప్రజల కంటే తెలివిగా ఉంటుంది". పురోగతి "నేను ఊహించిన దానికంటే చాలా వేగంగా" ఉందని హింటన్ గుర్తించారు. భద్రతను నిర్ధారించడానికి నియంత్రణ కోసం పిలుపునిచ్చారు. కార్పొరేట్ లాభాపేక్ష ఉద్దేశాలపై మాత్రమే ఆధారపడకూడదని ఆయన హెచ్చరించారు. "ఆ పెద్ద కంపెనీలు భద్రతపై మరిన్ని పరిశోధనలు చేయమని బలవంతం చేయగల ఏకైక విషయం ప్రభుత్వ నియంత్రణ" అని పేర్కొన్నారు.

మే 2023లో, సెంటర్ ఫర్ ఏఐ సేఫ్టీ హింటన్ సహా ఈ రంగంలోని ప్రముఖ శాస్త్రవేత్తలు సంతకం చేసిన ఒక ప్రకటనను విడుదల చేసింది. "మహమ్మారి, అణు యుద్ధం వంటి ఇతర సామాజిక-స్థాయి ప్రమాదాలతో పాటు ఏఐ నుంచి సంభవించే అవకాశమున్న వినాశకర ప్రమాదాన్ని తగ్గించడం ప్రపంచ ప్రాధాన్యతగా ఉండాలి" అని హెచ్చరించింది. సంతకం చేసిన వారిలో టెస్లా సీఈఓ ఎలోన్ మస్క్, ఆపిల్ సహ వ్యవస్థాపకుడు స్టీవ్ వోజ్నియాక్, నాడీ నెట్‌వర్క్‌లపై తన పనికి ఏఐ మార్గదర్శకుడిగా పరిగణించబడే యోషువా బెంగియో ఉన్నారు. ఏఐ వ్యవస్థలు చివరికి మానవ మేధస్సును అధిగమించగలవని, మానవ నియంత్రణ నుంచి తప్పించుకోగలవని, మానవాళికి వినాశకరమైన హాని కలిగించగలవని హింటన్ విశ్వసిస్తున్నారు. ఏఐ భద్రత, నైతిక వినియోగాన్ని నిర్ధారించడానికి గణనీయమైన వనరులను కేటాయించాలని, చాలా ఆలస్యం కాకముందే చురుకైన చర్యల తక్షణ అవసరాన్ని కూడా ఆయన సూచించారు.

# బోరుబావిలో పడిన బాలుడు మృతి

**భోపాల్ తరంగాలు**

: మధ్యప్రదేశ్‌లోని గుణ జిల్లాలో బోరుబావిలో పడిన బాలుడి కథ విషాదాంతంగా ముగిసింది. జిల్లాలోని పిప్లియా అనే గ్రామంలో శనివారం సాయంత్రం 5 గంటల సమయంలో 10 ఏండ్ల సుమిత్ మీనా ప్రమాదవశాత్తూ దాదాపు 140 అడుగుల లోతైన బోరుబావిలో పడిపోయాడు. సహాయక బృందాలు, స్థానికులు ఎంతో శ్రమించి ఆదివారం ఉదయం 9:30 గంటలకు మీనాను బయటకు తీసుకొనిరాగలిగారు. వెంటనే లైఫ్ సపోర్ట్ సిస్టమ్‌పై వెంటనే బాలుడ్ని రఘోఘర్ ఆస్పత్రికి తరలించారు. కానీ బాలుడ్ని రక్షించుకోలేకపోయామని జిల్లా ఎస్పీ సంజీవ్ సిన్హా తెలిపారు. అలాగే, 'క్షమించండి, బాలుడు ఇక లేడు' అని జిల్లా ప్రధాన వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ రాజ్‌కుమార్ రిషీశ్వర్ ఆస్పత్రి వద్ద విలేకరులకు తెలిపారు. కాగా, బాలుడ్ని రక్షించడం కోసం సహాయక బృందాలు రాత్రంతా కృషి చేశాయి. బోరుబావిలో బాలుడు 39 అడుగుల వద్ద చిక్కుకున్నట్టు గుర్తించి, అతన్ని చేరుకోవడానికి సమారతరంగా గొయ్యిని



# సంక్రాంతి తర్వాత రైతు భరోసా

(మొదటి తరువాయి)

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దూద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు రైతు భరోసా అందించిన తీరు, క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను, అధికారులు సేకరించిన సమాచారం తదితరాంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట మేరకు రైతులకు రైతు భరోసా ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన మాట మేరకు ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 72,659 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ అంకెలు తెలియజేస్తాయని చేశామని చెప్పారు.

రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే రూ. 21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చెప్పారు. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వంలో నిర్మించిన రైతు వేదికలను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని నిర్ణయించామని చెప్పారు. రైతు వేదికలను ఆధునీకరించేందుకు ప్రభుత్వం రైతునేస్తం కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేసి రైతు సమస్యలను పరిష్కరించేందుకు రైతు నేస్తం కార్యక్రమాన్ని చేపట్టినట్టు గుర్తు చేశారు. 110 రైతు వేదికల్లో నాలుగు కోట్లపైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే యాసంగి పంటకు పెట్టుబడి సాయంగా రాష్ట్రంలోని రైతులందరికీ రైతు భరోసా నిధులు విడుదల చేసిన విషయాన్ని వివరించారు. 1,57,51000 ఎకరాలకు రూ. 7,625 కోట్ల నిధులు రైతుల ఖాతాలో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఏడాది పాటు శ్రమించినా అనుకోని ప్రకృతి విపత్తులతో పండిన పంట చేతికి వస్తుందో, రాదో అని భయాలు నిత్యం రైతులను వెంటాడుతున్నాయన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు. పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందన్నారు. 2024-25లో రాష్ట్రంలో ఒక లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. 2023-24 ఏడాదికిగానూ ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ. 80.10 కోట్లు విడుదల చేయగా రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తం రూ. 133.5 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి ప్రతి క్వింటాకు రూ. 500ల బోనస్‌గా చెల్లిస్తుందని తెలిపారు. గత వానా కాలంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జిల్లాల్లో ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేందుకు జిల్లాల వారీగా సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరసత్వాన్ని వదులుకుంటున్నారు

(మొదటి తరువాయి)

జాబితాలో పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఫిజీ, మయన్మార్, థాయిలాండ్, నమీబియా, నేపాల్, శ్రీలంకలు కూడా ఉన్నాయి. అయితే, ఈ దేశాలు అభివృద్ధి విషయంలో భారత్ కంటే వెనకబడిన దేశాలు కావటం గమనార్హం. అయినప్పటికీ, ఈ దేశాల పౌరసత్వాన్ని భారతీయులు పొందారు. ఇవి కాకుండా భారతీయులు పౌరసత్వం కోసం ముఖ్యంగా యూఎస్, కెనడా, రష్యా, చైనా, ఈజిప్ట్, న్యూజిలాండ్, సింగపూర్, దక్షిణాఫ్రికా, స్పెయిన్, సూడాన్, స్విట్జర్లాండ్, ట్రినిడాడ్ అండ్ టొబాగో, యూకే, టర్కీ, యూఏఈ, వియత్నాం వంటి దేశాలను ఎంపిక చేసుకున్నారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) సమర్పించిన సమాచారం ప్రకారం.. 2022లో రికార్డు స్థాయిలో 2,25,620 మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారు. 2023లో ఇది 2.16 లక్షలకు పైగా ఉన్నది. 2015 నుంచి 2023 వరకు 12 లక్షల మందికి పైగా భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకొని, ఇతర దేశాల పౌరసత్వాన్ని పొందటానికి నిర్ణయించుకున్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన ఏడాది అయిన 2020లో అత్యల్ప సంఖ్యలో 85,256 మంది భారతీయులు ఇతర దేశాల పౌరసత్వాన్ని ఎంచుకున్నారు. అయితే, భారతీయులు పౌరసత్వాన్ని వదులుకోవటానికి 'వ్యక్తిగతం' కారణంగా కేంద్రం వివరించింది. మెరుగైన కెరీర్ అవకాశాలు, జీవన నాణ్యత, మెరుగైన విద్యా అవకాశాలు వంటి కారణాలే భారత పౌరసత్వాన్ని వదులుకోవటానికి దారి తీస్తున్నాయని కొంత మంది నిపుణులు అంటున్నారు. కార్మికులు, ప్రొఫెషనల్స్, నిపుణులతో సహా దాదాపు 1.30 కోట్ల మంది భారతీయ పౌరులు ప్రస్తుతం విదేశాల్లో నివసిస్తున్నారని విదేశీ మంత్రిత్వశాఖ నివేదించింది.

# 179 మంది సజీవ దహనం

(మొదటి తరువాయి)

ఆదివారం ఉదయం దక్షిణ కొరియాలోని ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతూ అదుపు తప్పింది. రన్‌వేపై నుంచి కంచెలోకి దూసుకెళ్లింది. రన్‌వేను తాకుకుంటూ వెళ్లిన విమానం నేరుగా గోడను ఢీకొట్టి మంటల్లో చిక్కుకున్నది. ఈ ప్రమాదంలో విమానం పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో మొత్తం 179 మంది మరణించినట్టు అధికారులు, స్థానిక వార్తా సంస్థలు తెలియజేశాయి. ఈ ప్రమాదం నుంచి కేవలం ఇద్దరు సిబ్బంది మాత్రమే ప్రాణాలతో బయటపడినట్టు సమాచారం. బ్యాంకాక్ నుంచి జెజు ఎయిర్‌ఫ్లైట్‌కు చెందిన 7సీ2216 నంబర్ బోయింగ్ 737-800 శ్రేణి విమానం 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో వస్తున్న క్రమంలో ముయాన్ కౌంటీలోని విమానాశ్రయంలో ఈ ప్రమాదం సంభవించింది. ల్యాండింగ్ గేర్ పని చేయకపోవటం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని అధికారులు అనుమానిస్తున్నారు. కాగా, ఈ విమాన ప్రమాద లైవ్ దృశ్యాలు సోషల్ మీడియాలో షాక్‌కు గురి చేస్తున్నాయి. ఫ్లైట్ ఒక్కసారిగా పేలిపోయి, భారీగా మంటలు చెలరేగిన దృశ్యాలు కనిపించాయి. ఈ ఘటనలో విమానం మొత్తం పూర్తిగా కాలిపోయింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించాయి. ఇందుకు మొత్తం 32 అగ్నిమాపక వాహనాలు, పలు హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోరు సాంగ్-మోక్ ఈ ప్రమాదంపై స్పందించారు. అంతర్గత, భద్రతా మంత్రిత్వ శాఖకు కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యలు చేపట్టాలని చెప్పారు. విమానంలో ప్రయాణిస్తున్నవారిలో ఎక్కువ మంది కొరియన్లు,



ఇద్దరు థారు దేశస్థులు ఉన్నారని తెలిసింది.

**జనవరి 4 వరకు జాతీయ సంతాప దినాలు**

విమాన ప్రమాద ఘటన నేపథ్యంలో చోరు సాంగ్-మోక్ వచ్చే నెల 4 వరకు జాతీయ సంతాప దినాలను ప్రకటించారు. ఈ ప్రమాదంపై ఎక్స్‌లో ఆయన స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సానుభూతి తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని ప్రత్యేక విపత్తు జోన్‌గా ప్రకటించారు. ఇటు థారులాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రా కూడా మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి సానుభూతిని తెలియజేశారు.

**క్షమాపణలు చెప్పిన జెజు సీఈఓ కిమ్ ఈ-బే**

జెజు ఎయిర్‌లైన్స్‌ను దక్షిణ కొరియాలో భారీ బడ్జెట్‌తో 2005లో స్థాపించారు. అయితే, ప్రస్తుత ఘటనతో ఈ ఎయిర్‌లైన్స్ తొలిసారి ఇది అతిపెద్ద ప్రమాదాన్ని చూసింది. ఈ ప్రమాదంపై జెజు ఎయిర్ సీఈఓ కిమ్ ఈ-బే స్పందించారు. ప్రమాదం పట్ల క్షమాపణలు చెప్పారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామనీ, అదే తమ ప్రాధాన్యత అని చెప్పారు. దర్యాప్తునకు ఎయిర్‌లైన్స్ సహకరిస్తుందని వివరించారు.

**గతంలో ప్రమాదాలు**

1997లో గువామ్‌లో కొరియన్ ఎయిర్‌లైన్స్ ప్రమాదంలో 200 మందికి పైగా మృతి చెందారు. ఆ తర్వాత అతిపెద్ద విమాన ప్రమాదం ఇదే కావటం గమనార్హం. ఇక ఎయిర్ చైనా నడిపే బోయింగ్ 767-200 విమానం 2002లో దక్షిణ కొరియాలో ప్రమాదానికి గురై 129 మంది మరణానికి కారణమైంది. ఈ ఘటనలో 37 మంది గాయపడ్డారు.

# అక్కినేని వల్లే తెలుగు సినిమా మరో స్థాయికి

(మొదటి తరువాయి)

ప్రశంసించారు. నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలను చాలా చక్కగా చూపించేవారని గుర్తు చేసుకున్నారు. బాలీవుడ్ దర్శకుడు తపన్ సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్ కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు.

భారతీయ చలనచిత్ర రంగం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ప్రధాని అన్నారు. తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను వచ్చే ఏడాది మన దేశంలో నిర్వహించబోతున్నామని ప్రధాని చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలిపారు. రాజ్యాంగం భారతీయులందరికీ ఓ మార్గనిర్దేశకం అని ప్రధాని రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర గ్రంథంపై ప్రజలు తమ అభిప్రాయాలను వీడియోలుగా రూపొందించి.. ఈ వెబ్‌సైట్‌లో పంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని భాషల వారు రాజ్యాంగ పీఠికను.. అనేక విషయాలను చదివి.. అర్థం కాని వాటిపై ప్రశ్నలు సైతం అడగవచ్చని ప్రధాని తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని ప్రస్తావనపై తనయుడు, నటుడు అక్కినేని నాగార్జున ధ్యాంక్స్ చెప్పారు.

# నేడు ప్రత్యేక అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరౌతారనే చర్చ జరుగుతున్నది. మన్మోహన్ సింగ్ హయాంలోనే ఆయన కేంద్ర మంత్రిగా పని చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కూడా మన్మోహన్‌సింగ్ ప్రధాన మంత్రిగా ఉండగా జరిగింది. ఆయనతో కేసీఆర్‌కు ఎంతో అనుబంధం ఉన్నది. ఈ కారణంతో ఆయన శాసనసభ వేదికగా మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి. నరసింహా చార్యులు పలు సూచనలు చేశారు. సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో లాగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలన్నారు. సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుని సమావేశాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు, రాష్ట్ర డీజీపీ పోలీసు ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

# 'ఢిల్లీలో ఆపరేషన్ లోటస్'

(మొదటి తరువాయి)

చేస్తోందని మండిపడ్డారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన పై విధంగా వ్యాఖ్యలు చేశారు."ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఓటమి తప్పదనే విషయం బీజేపీకి అర్థమైపోయింది. వారికి సీఎం అభ్యర్థి లేరు. దార్శనికత, విశ్వాసం కలిగిన వ్యక్తులు లేరు. అందుకే కాషాయ పార్టీ గెలుపు కోసం కొత్త ఎత్తుగడలు వేస్తోంది. ఎన్నికలను ప్రభావితం చేసేందుకు 'ఆపరేషన్ లోటస్' స్కామ్ ద్వారా డిసెంబరు 15 నుంచి విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. దీనిలో భాగంగా ఓటరు జాబితాను ట్యాంపరింగ్ చేసింది" అని కేజ్రీవాల్ ఆరోపించారు. "కొన్ని రోజులుగా న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ తన ఆపరేషన్‌ను కొనసాగిస్తోంది. ఈ 15 రోజుల్లో 5 వేల మంది ఓటర్లను తొలగించేందుకు కొత్తగా దరఖాస్తులు వచ్చాయి. అంతేకాకుండా.. 7,500 మంది ఓటర్లను జాబితాలో చేర్చేందుకు అప్లికేషన్లు వచ్చాయి. 12 శాతం ఓట్లలో అవకతవకలు జరుగుతున్నాయి" అని కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిగానే పోటీ చేయనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 70 స్థానాలకు అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేసింది. కేజ్రీవాల్ న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనుండగా.. సీఎం ఆతిశీ మరోసారి కాల్కాజీ సీటు నుంచి బరిలో నిలుస్తున్నారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ.. ఆయా పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

# గంటకు 450 కిలోమీటర్లు..

(మొదటి తరువాయి)

ఇది అత్యధికంగా గంటకు 450 కిమీ వేగాన్ని అందుకోగలదని తెలిపింది. ఇది వినియోగంలోకి వచ్చే నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెప్పింది. ఈ ట్రైన్ బీజింగ్ నుంచి షాంఘైకి కేవలం 2.5 గంటల్లోనే ప్రయాణించగలదు. గతంలో ఈ ప్రయాణానికి నాలుగు గంటల సమయం పట్టేది. చైనాలో అతిపెద్ద హైస్పీడ్ రైలు వ్యవస్థ ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. మొత్తం 45,000 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లోనే చైనా ప్రభుత్వరంగ రైల్వే సంస్థ సీఆర్450 ప్రొటోటైప్‌ను డిసెంబర్‌లో పరీక్షిస్తామని పేర్కొంది.

14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టు చైనా 14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని కింద హైస్పీడ్ రైళ్లు, వంతెనలు, ట్రాక్‌లు, సొరంగాలు నిర్మించనున్నారు. సీఆర్ 400 మోడల్ కంటే 12 శాతం తక్కువ ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సీఆర్400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక గత మోడల్ కంటే అదనంగా 50 కిలోమీటర్లు అధిక వేగంతో ప్రయాణించగలదు. ఇంజిన్ పరీక్షల్లో ఇది అత్యధికంగా గంటకు 453 కిమీ వేగాన్ని అందుకుంది. అమెరికాకు దీటుగా జె-36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరణ చైనా రెండ్రోజుల క్రితమే ఆరో తరానికి చెందినదిగా చెబుతున్న జె-36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూలో దీనిని అభివృద్ధి చేసినట్టు భావిస్తున్నారు. దీనికి మూడు ఇంజిన్లు అమర్చినట్లు భావిస్తున్నారు. ఇది అమెరికాకు చెందిన ఎఫ్-35, ఎఫ్-22 రాప్టర్లను సవాలు చేయగలదని చెబుతున్నారు.

# పీఎస్ఎల్వీ సీ-60 ప్రయోగానికి కౌంట్‌డౌన్



(మొదటి తరువాయి)

నిర్ణయించారు. దీంతో ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. ఇది నిరంతరాయంగా కొనసాగాక.. సోమవారం రాత్రి 9.58 గంటలకు పీఎస్ఎల్వీ-సీ60 కక్ష్యలోకి దూసుకెళ్లనుంది. అంతరిక్షంలోనే 2 చిన్న వ్యామనౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతికత అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రయోగం సాగనుంది.

## సంపాదకీయం

# స్త్రీవాద కవయిత్రుల తండ్రి ప్రేమ

ఒక నాన్న వేలుపట్టి నడిపించి మార్గదర్శనం చేసే దిక్సూచి కావొచ్చు. ఇంకో నాన్న మధ్యలోనే గాడి కింద పడేసి అనుబంధాల్ని విడిచినవాడు కావచ్చు. కొందరికి నాన్న ఇష్టుడు. మరికొందరికి పెత్తనం చెలాయించే అధికారం. అమ్మని బానిసగా చూసే నాన్నలూ ఉన్నారు. నాన్న పేరు మీదే కదా పితృ స్వామ్య వ్యవస్థ ఉంది. ఐతే, స్త్రీవాదాన్ని బలంగా వినిపించిన కవయిత్రులు కొందరు వాళ్ళ తండ్రిని హృదయాలకు హత్తుకున్నారు. ఘంటసాల నిర్మల తన తండ్రి స్మృతిలో వెలువరించిన కవిత 'ఒక మామూలు నాన్నారి కోసం'. రైల్వే శాఖలో నలభై ఏళ్ల పాటు పనిచేసిన తండ్రి జీవితాన్ని కవయిత్రి మన ముందుంచుతారు. ఎక్కే రైలుతో దిగే రైలుతో దాదాపు 40ఏళ్ల జీవితం గడిచిపోయిందంటారు: "నాన్నారూ/ ఉన్నన్నాళ్ళూ మాకు జవజీవాల్ని సమకూర్చి/ జీవితాల్ని అమర్చి పెట్టినన్నాళ్ళూ మీరు/ సమాజం రుద్దిన విలువల చట్రంలో ఆపాదించిన/ సూత్రాల చక్రంలో నలుగుతూ/ నలుగుతున్నాననుకోకుండానే కాలాలు గడిపారు/ సగం జీవితం చద్ది అన్నమే! రెండు క్యారేజీలతో ఇవాళ తెల్లవారుజామున/ మెయిలుకో, సర్కారుకో డ్యూటీ ఎక్కితే మళ్ళీ రావడం రేపు రాత్రికే" అని దిగులుపడతారు కవయిత్రి. నాన్న తనకోసం లెక్కలు చెప్పడం, స్టీలు క్యారేజీ తనకు ఇచ్చి సత్తు క్యారేజీ మోసుకెళ్ళడం, పోటీలో బహుమతులు వస్తే ఆయనే గెలిచినట్టు ఆనంద పడటం, పెద్దమ్మాయి సంగీతానికి పరవశం చెందడం... ఇలా ఎన్నో తీపిగుర్తులను కవయిత్రి కవితలో నమోదు చేశారు. "అంత చిరంతపు తీపి బాల్యాన్ని/ ఇంత ఘాటయిన క్రమశిక్షణనీ/ రంగరించి ఇచ్చిన మీరు/ అలా చెప్పకుండా అధాటున/ వెళ్ళిపోయారేం/ నాన్నారూ! ఉద్యోగాసాంతం అసలెప్పుడూ ఆఖరి నిమిషంలోనే బండి అందుకున్న మీరు/ ఎంత డ్యూటీ అయిపోయిందనుకుంటే మాత్రం/ అంత అకస్మాత్తుగా వెళ్లిపోతారా!" అని విలపిస్తారు. ఆయన దూరమైన 'దిగులు దుఃఖం' ఉండ కడుతూనే ఉంది. కళ్ళ కాల్వలు ఎడ తెగడం లేదని కవయిత్రి కలం కన్నీరు కార్చింది. పితృస్వామ్య వ్యవస్థపై తిరుగు బావుటా ఎగరేసిన కవయిత్రి మందరపు హైమవతికి నాన్న మాత్రం అమ్మలా కనపడ్డాడు. ఈ కవయిత్రి నాన్నను గుండెల్లో పెట్టుకున్నారు. "అమ్మ బొజ్జలో బజ్జున్నది/ ఆడపిల్లని తెలిస్తే/ విషం సూది గుచ్చి/ విముక్తి గీతం పాడుతారు/ కొందరు నాన్నలు/ నాన్నకు నేనంటే ఆరో ప్రాణం" అంటూ అక్షరాల్లో దాచుకున్నారు. కొందరికి నాన్నంటే చందమామ కథల్లో రాక్షసుడు. నాన్నని చూస్తే గుండెల్లో బాంబులు పేలతాయి. ఏం కావాలన్నా అమ్మే మధ్యవర్తి. కానీ కవయిత్రి నాన్న ఇందుకు మినహాయింపు: "బాల్యంలో నా అభీష్ట క్రీడాస్థలం/ నాన్న వక్షస్థల మైదానం/ చిన్న ప్పుడు నిద్ర మంచం మీద నుంచి కింద పడి/ గుక్క పట్టి ఏడుస్తున్నప్పుడు/ భుజం మీద ఎత్తుకొని తెల్లవార్లు జోకొట్టి/ నిద్రపుచ్చిన లాలి పాట" అని నాన్నకి కితాబు ఇస్తారు. వానలో తనతో పాటు పడవలు వదిలిన బాలుడు నాన్న, గగన వీధి నుండి దిగి ఇంటికొచ్చిన చందమామ నాన్న, శీతాకాలం గోరువెచ్చని సూరీడు నాన్న, మార్కులు తగ్గినపుడు అమ్మ కోప్పడితే చల్లని మాటల ఛత్రం నాన్న... అంటూ కవయిత్రి నాన్నను పొదువుకుంటారు. "ప్రపంచ సాహిత్యంలో నా అభిమాన పదం నాన్న" అని ప్రకటిస్తారు. ఒక స్త్రీవాద కవయిత్రి 'నాన్న' నా అభిమాన పదం అని ప్రకటించారంటే తండ్రి ఆమెను ఎంత ప్రభావితం చేశాడో తెలిసిపోతుంది. ఉన్నట్టుండి వెళ్లిపోతారని తెలిసినా, వెళ్ళిపోయిన తర్వాత ఆ జ్ఞాపకాల నుండి తేరుకోవడం కష్టమే. అవెప్పుడూ కళ్ళ ముందు కదులుతుంటాయి. అలాంటి జ్ఞాపకాల కలబోతతో 'కొనసాగింపు' అనే కవిత రాశారు శిలాలోలిత. "నాన్న వెళ్ళి తలుపేసుకున్నారు. అయితే, అది ఎప్పటికీ తీయని తలుపు" అని కవయిత్రి విలవిలలాడిపోతారు. "అర నిమిషం కరెంటు పోయినా/ ఊపిరాడని నాన్నను/ గాజు ముక్కల గదిలో మూసేశాం కదా/ చిన్నప్పుడు స్నానాలు చేయించిన నాన్నను/ బాకీ తీర్చుకోవడానికా అన్నట్లు తలో చెంబూ నీళ్ళు పోసి స్నానాలు చేయించాం" అంటారు. నాన్న ప్రేమను, ఆప్యాయతను, అనురాగాన్ని పొంది వెలిగిన మరో కవయిత్రి చల్లపల్లి స్వరూపారాణి. 'నాన్న కోసం' అనే కవితలో నాన్నను ఆమె ఆంతరంగిక మిత్రుడుగా చూస్తారు. బాల్య స్నేహితుడిగా చాటుతారు. తండ్రి ముందు భూమ్యాకాశాలు చిన్నబోతాయంటారు. తండ్రి స్మృతి తొలిపొద్దులా మెరుస్తూనే ఉంటుందట. "మా నాన్న రిమోట్ నాన్న కాదు, పోలీసు నాన్న కాదు" అంటూ పొంగిపోతారు. అంతలోనే నాన్న జ్ఞాపకాల 'అపరాధ శిలువ' గుండె కెత్తుకున్నాను అని ఇలా వేదనకు గురౌతారు: "నీ సమాధి తల వాకిట్లో/ వెలితి వెలితిగా నిలబడి/ బొట్లు బొట్లుగా కరిగే/ కొవ్వొత్తిని నేనే నాన్నా". కొన్ని సందర్భాల్లో తండ్రి మాటలను పిల్లలు పెడచెవిన పెడతారు. 'నీకేం తెలుసు పో' అంటారు. కానీ వారు సంతానాన్ని పొందాక, తండ్రి పాత్ర ఏమిటో నెమ్మదిగా తెలుస్తుంది. తండ్రి దూరమయ్యాక అర్థం కావడం మొదలవుతాడు. ఈ నేపథ్యంలో శైలజామిత్ర 'తండ్రి స్మృతి' కవిత రాశారు: "నాన్నా! సగానికి పైగా జీవితం గడిచాక/ ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు/ ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి/ కలిస్తేనే ఒక రోజవుతుందని తెలుసు కాని/ స్వార్థం, అసూయ, కపటం, అబద్ధం/ కలగలిపితేనే నేడొక మనిషని ఒకప్పుడు నువ్వు చెప్పింది గుర్తుకు వచ్చి/ ఇప్పుడిప్పుడే నాకు అర్థం అవుతున్నావు నాన్నా" అంటూ తండ్రి చెప్పిన సమాజ పోకడల్ని కవయిత్రి గుర్తు చేసుకున్నారు. కొందరు నాన్నలు అపురూప జ్ఞాపకాలైతే, మరికొందరు చేదు జ్ఞాపకాలు. కె. గీత 'చివరి స్పర్శ' కవిత రెండు పార్శ్వాలనూ చూపిస్తుంది. నాన్న ఒక గుణపాఠంగా మిగిలాడు గానీ, ఏ ఒక్క గుండె లోనూ చిత్రపటం కాలేకపోయాడని కవయిత్రి బాధపడతారు. తండ్రి వీపు మీద ఆడిన బాక్సింగ్, భుజాలపై తిరిగిన రంగుల రాట్నం... ఇలా కొన్ని జ్ఞాపకాల్ని చెబుతారు. ఐతే తల్లిని కొట్టిన తండ్రిని పెట్రోలు పోసి తగలేయాలనిపించిందని కూడా నిక్కచ్చిగా చెప్తారు: "అమ్మ కళ్ళు నిండినప్పుడల్లా/ పెట్రోలేసి నిన్ను తగలెయ్యాలన్పించేది/ నిన్న -ఎందుకో బతికితే బావుణ్ణనిపించింది/ హఠాత్తుగా పాడె మీంచి లేచి/ నువ్వు నడిచెళ్ళిపోతే బావుణ్ణనిపించింది" తండ్రి బతకాలని కవయిత్రి కోరుకున్నారు. "నువ్వు నాకు వద్దనిపించే నాన్నవి/ అమ్మని కష్టపెట్టిన రాక్షసుడివి/ అయినా నా శరీరంలో భాగం కాలిబూడిదైనట్లయింది/ పార్థివ కర్ణంలో అన్నయ్య 'డేడీ' అని పిల్చినపుడు/ నిన్ను పట్టి కుదిపి తీసుకెళ్ళి పోవాలన్పించింది" అంటారు. ఈ కవితలన్నీ కూడా కవయిత్రులు వాళ్ల తండ్రులు చనిపోయాక రాసిన కవితలు. సాహితీ లోకంలో తమ తండ్రులకి వాళ్ళు ఇచ్చిన గొప్ప నివాళి. తండ్రి చనిపోయాక ఆయన కూర్చున్న కుర్చీ, పడుకునే మంచం, తినే కంచం, చదివే పుస్తకం దేన్ని చూసినా ఆ జ్ఞాపకాల లోకి వెళ్ళిపోతాం. చదవాలే గాని ప్రతీ తండ్రీ ఒక బతుకు పుస్తకం

# వింతైన వంటకంబు..!

'వివాహ భోజనంబు వింతైన వంటకంబు వియ్యాలవారి విందు హ్హా నాకె ముందు అంటూ మాయాబజారులో పాట వస్తుంటే, వంటకాల ప్రదర్శన భళే నోరూరిస్తుంది. భోజన ప్రియులకు మరీనూ. మానవ సామాజిక పరిణామంలో వంట కనుగొనడం ఓ గొప్ప ఆవిష్కరణ. పచ్చికాయలు, గడ్డలు, పండ్లు, ఆకులు, అలమలు ఏరుకుని తిన్న మానవుడు నిప్పు కనుగొన్న తరువాతనే వంట పంటకు మార్గమేసి ఉంటది. అదీ బహుశా మాంసాహారమయి ఉంటదని అనుకోవచ్చు. ఏది ఏమయినా వంట అనేది మానవుని 'రసా'యన శాస్త్ర అభివృద్ధికి ఒక సూచిక. వంటతోనే రుచుల వైవిధ్యత మరింత విస్తృతమైంది. వంటిల్లు, వంటగది, వంటగత్తె, వంట మనిషి, వంటల వల్లభుడు, నలభీములు.. ఇలా ఎన్ని ఏర్పడ్డాయి! స్త్రీలను వంట ఇంటికే పరిమితం చేసిన పరిణామాలు, సామూహిక వంటశాలలు, ఉమ్మడి వంటశాలలు ఇలా ఎన్నో వాటిని మనం చూస్తాము. వంట ఒక శాస్త్రంగా తయారైంది. మహిళల వంటపని వెలకట్టనిదిగా ఉంటోందన్న విమర్శ కూడా వెల్లువెత్తింది. వంటపని మహిళలకు ఓ గుదిబండగానూ మారింది. అదలా ఉంచితే, అనేకానేక పనులు, ఒత్తిడి, ఆదాయ వ్యవహారాల్లోపడి ఇంట్లో వంటకు సమయాన్ని కేటాయించడం తగ్గిపోతున్నది. హొటళ్లు, కర్రీపాయింట్లు, మెస్‌లు ఇపుడు పట్టణాలలో, నగరాలలో విపరీతంగా పెరిగిపోయాయి. ఇంకేముంది హాయిగా రకరకాల రుచులకు ఒక్క ఆర్డరుతో భుజించవచ్చని భావిస్తున్నారు. అందులో స్విగ్గీ, జమాటోలాంటి ఏజెన్సీలు వచ్చేశాక పది నిముషాల్లో కోరుకున్న వంటకం ఇంటి ముందుంటుంది. ముఖ్యంగా నగరాల్లో విద్యార్థులు, కోచింగ్‌లు తీసుకునే వాళ్లు, ఉపాధి కోసం వచ్చిన వాళ్లు, ఎందరో హొటళ్ల తిండి మీదనే జీవితాలను లాగించేస్తున్నారు. ఇక వీకెండ్స్‌లో ఉద్యోగాలు, కుటుంబాలు ఇంటి వంటను దూరం పెట్టి కొత్త రుచుల కోసం, విశ్రాంతి కోసం బయట తినడం ఫ్యాషనయిపోయింది. అందుకనే ఆహార వ్యాపారం ఇపుడు అత్యంత పెద్దదిగా మారిపోయింది. ఉదయమే మనం చేసుకుని తినే అల్పాహారానికి సంబంధించిన ఇడ్లీ పండి, దోసెపిండిని షాపుల్లో ప్యాకెట్లలో తయారుగా అమ్ముతున్నారు. తినడానికి సిద్ధంగా ఉండే (రెడీటూ ఈట్) ప్యాకెట్ల ఆహారాలు ఇపుడు విపరీతంగా ఫ్రిడ్జ్‌లలో నిల్వ చేసిన, నిల్వ కోసం రసాయనాలు కలిపిన ఆహారాలను తినడం పాశ్చాత్యులకే కాదు మాకూ తెలుసని మనమూ అలవాటు చేసుకున్నాము. ఆహారం ఘనమైన వ్యాపారమయ్యాక, లాభాలు పెరిగాక, జరగకూడనివన్నీ జరిగిపోతుంటాయి.



అందువల్లనే మన దేశంలో ఊబకాయం, మధుమేహం విపరీతంగా పెరిగిపోతున్నది. అనేకరకాల అనారోగ్యాలూ తలెత్తుతున్నాయి. ప్రాసెస్డ్ ఆహార పదార్థాలవల్ల శరీరంలో కొవ్వు పెరిగి వ్యాధులబారిన పడుతున్నారు. ఇటీవల చెన్నరుకు చెందిన మద్రాస్ డయాబెటిస్ రిసెర్చ్ ఫౌండేషన్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ మొదలైన సంస్థలు పరిశోధనలు చేసిన అధ్యయన వివరాలు వెల్లడించారు. అనేక ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల పాంక్రియాస్‌పై వత్తిడి పెరిగి మధుమేహం పెరుగుతున్నదని చెప్పారు. ప్రాసెస్ చేసిన ఆహారంవల్ల కాలేయ కొవ్వు పెరిగిపోతున్నదనీ తెలిసింది. చక్కెర, సోడియం ఎక్కువగా ఉండడంవల్ల రక్తపోటు వ్యాధికి కారణమవుతోందనీ అధ్యయనం తెలుపుతోంది. ఇక పానియాలు (డ్రింక్స్) థమ్సప్, ఫాంటా, మాజా, స్ప్రైట్ వగైరాలలో కూడా చక్కెరలు, పిండిపదార్థాలు, ఇతర రసాయనాలుంటాయని, అవి అనారోగ్యానికి కారణమవుతాయని తెలిపారు. వీటిని మన సినిమా హీరోలు మరీ ప్రచారం చేసి వ్యాపారం పెంచుతుంటారు. ఆహారం నిల్వ ఉంచడం కోసం వేసే రసాయనాలు, ఆకర్షణీయంగా కనపడడం కోసం వాడే రంగులు, మొదలైన వాటితో క్యాన్సర్ వ్యాధి పెరుగుతోందని చెబుతున్నారు. ఇవిగాక ఇంకా కల్తీ పదార్థాలు, కుళ్లిన, పనికిరాని పదార్థాలనూ అమ్మటం విపరీతంగా పెరిగిపోయింది. ఇకపోతే దేశంలో ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, పానీయాలు, మొదలైన బయటి తిండ్లపై ఖర్చు పెరిగిందని, ఇంటిలో వండే ఆహారంపై ఖర్చు తగ్గించారని కుటుంబ వినియోగ సర్వే చెబుతోంది. అందుకను గుణంగానే వ్యాధులు పెరుగుతున్నాయి. దేశంలో 56శాతం వ్యాధులకు ఈ అనారోగ్యకరమైన ఆహారమే కారణమని ఈ ఏడాది ఆర్థిక సర్వే ఉటంకించింది. ఒకవైపు సరైన తిండి దొరకక, పౌష్టికాహార కొరతతో బాధపడుతూ చస్తున్నారు. మరోవైపు అనారోగ్యకర ఆహారంతో రోగాల బారినపడి చస్తున్నారు.

ప్రజల అనారోగ్యాలకు కారణమవుతున్న, ప్రాణాలకే ముప్పు తెస్తున్న వ్యాపారంపై ప్రభుత్వాలకు సరయిన నిఘా కానీ నియంత్రణ కానీ లేదు. అటువైపుగా ఆలోచించటమూ లేదు. ఎవరి ఆరోగ్యం వారి బాధ్యతే అన్నట్టుగా చూస్తున్నాయి ప్రభుత్వాలు. వ్యాపారాన్ని మాత్రం యధేచ్ఛగా సాగించటానికి తోడ్పాటునిస్తున్నాయి. ఈ వ్యాపారాలను నియంత్రించి ప్రజల ఆరోగ్యాలను ప్రభుత్వాలు కాపాడాలి. రుచుల మోజుల్లోపడి బయటి తిండిని తగ్గించుకుంటే మంచిదని దీనివల్ల తెలుసుకోవాలి. ఇంటివంటా.. వంట ఇల్లూ.. వర్థిల్లితేనే మనకు ఆరోగ్యం.

# మ్యాజిక్ ఆఫ్ బుక్స్



ది జాయ్ ఆఫ్ రీడింగ్: సెలబ్రేటింగ్ ది మ్యాజిక్ ఆఫ్ బుక్స్" పుస్తక మహోత్సవానికి ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) ఇచ్చిన క్యాప్షన్ ఇది. చదవడంలోని ఆనందాన్ని, పుస్తకంలోని మ్యాజిక్‌ని సంబరం చేసుకోమంటున్నది ఏఐ. పుస్తకం పఠనం మానవ వికాసానికి, విజ్ఞానానికి ఆధారం. 'చదవడం ఒక సంభాషణ. అన్ని పుస్తకాలు మనతో మాట్లాడతాయి. కాని, మంచి పుస్తకం వింటుంది కూడా' అంటారో రచయిత. శరీరానికి వ్యాయామం ఎంత అవసరమో, మనసుకు చదవడం అంత అవసరం. 'సంస్కృతిని నాశనం చేయడానికి మీరు పుస్తకాలను కాల్చాల్సిన అవసరంలేదు. వాటిని చదవడం మానేయండి' అంటాడు రచయిత రే బ్రాడ్‌బరీ. సంస్కృతి వికాసంలో పుస్తకం నిర్వహించే భూమిక ఎంత కీలకమైనదో దీన్నిబట్టే అర్థమౌతుంది. గతంలో ప్రయాణాల్లో, తీరిక సమయాల్లో చదువొచ్చిన ఎవరి చేతిలో చూసినా పుస్తకం కనిపించేది. నట్టింటిలోకి నడిచొచ్చిన టీవీ పుస్తకం పట్టుకోకుండా చేస్తే, ఆ తర్వాత వచ్చిన మొబైల్ పుస్తక పఠనాన్ని దూరం చేసింది.

ప్రతిరోజూ కనీసం ఆరు నిమిషాల పాటు పుస్తకం చదివితే చాలు, హృదయ స్పందనతో పాటు కండరాలపై ఒత్తిడి 60శాతం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా ఒత్తిడిని ఎదుర్కోవడానికి టీ, కాఫీ తాగడం, నడక వంటివి చేస్తుంటారు. వీటన్నింటికంటే శ్రేష్టమైనది, ఆరోగ్యకరమైనది పుస్తకపఠనం అని యుకెలోని 'ససెక్స్' యూనివర్శిటీ గతంలో నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడైంది. రక్తపోటు, హృదయ స్పందనరేటు, మనోవేదన, ఒత్తిడి వంటివి పుస్తక పఠనం ద్వారా తగ్గుతాయని అమెరికాలోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ పరిశోధన వెల్లడించింది. పుస్తకం ఏదైనా కావొచ్చు. పఠనం మెదడుకు ఔషధం అని మానసికవేత్తలు చెబుతున్నారు. 'పుస్తకం దీపంలా వెలుగునిచ్చి, మనోమాలిన్యమనే చీకటిని తొలగిస్తుంది" అంటారు అంబేద్కర్. అంతేకాదు పుస్తకాలు చదవని వారితో పోల్చితే చదివేవారు మెరుగైన ప్రతిభ కలిగివుంటారని బ్రిటన్‌లోని నేషనల్ లిటరసీ ట్రస్ట్ సర్వే తేల్చింది. అమెరికా, న్యూజిలాండ్, ఫిన్లాండ్, ఇంగ్లాండ్, కెనడా, సింగపూర్ వంటి దేశాలలో ఎన్ని పుస్తకాలు చదివామో చెప్పుకోవడం గొప్పతనంగా భావిస్తారు. వారి స్కూళ్లలో బోధనతోపాటు పుస్తక పఠనం ఒక పాఠ్యాంశంగా వుంటుంది. తల్లిదండ్రులు రోజూ కొంత సమయం పుస్తకాలు చదవడానికి కేటాయిస్తే పిల్లలు వారిని అనుసరిస్తారు. ఖాళీ సమయాల్లో పిల్లలను పుస్తకాల షాపులకు, పుస్తక ప్రదర్శనలకు, గ్రంథాలయాలకు, పుస్తక ఆవిష్కరణ సభలకు తీసుకెళుతుండటం వలన, పిల్లల్లోనూ పుస్తకాలు చదవాలన్న జిజ్ఞాస పెరుగుతుంది. 'చదువని వాడజ్ఞుండగు/ చదివిన సదసద్వివేక చతురత గలుగున్!' అంటాడు పోతన. పుస్తక పఠనం పెంచుకోవాలన్న నిర్ణయం తీసుకోడానికి ఇదొక సందర్భం. 35వ పుస్తక మహోత్సవం విజయవాడ వేదికగా జనవరి 2 నుంచి 12 వరకూ జరగనుంది. సంక్రాంతికి ముందొచ్చే అతి పెద్ద పండుగ ఈ పుస్తక మహోత్సవం. 11రోజుల పాటు 200 స్టాళ్లకు పైగా ఏర్పాటు చేసిన ఈ మహోత్సవంలో 10లక్షల మందికి పైగా పుస్తక ప్రియులు పాల్గొంటారని అంచనా. పుస్తక సాంగత్యం పెంచుకోవడం ద్వారా విజ్ఞానం, మానసిక వికాసం అలవడుతుంది. 'పుస్తకాలు లేని ఇల్లు, ఆత్మలేని శరీరం లాంటిది' అంటాడు సిసిరో. డిజిటల్ పుస్తకాలొచ్చిన తర్వాత మామూలు పుస్తకాలకు కాలం చెల్లింది అనుకునే వారూ లేకపోలేదు. సాంకేతికత ఉచ్ఛస్థితిలో వున్న దేశాల్లో సైతం పుస్తక అమ్మకాలు పెరుగుతుండడం, ప్రపంచవ్యాప్తంగా బుక్ ఫెయిర్‌లు జరుగుతుండట పుస్తకాదరణకు నిదర్శనం. డిజిటల్ కంటే పుస్తక స్పర్శలోని అనుభవం గొప్పగా వుంటుంది. పుస్తకంలోని మ్యాజిక్ అదే. పుస్తకాలు, అక్షరాలు లేకుంటే మానవ విజ్ఞానం ఎలా వుండేది? అందుకే%ొ% నచ్చిన, మెచ్చిన, ప్రభావితం చేసిన పుస్తకం కొనుక్కోవాలి. ఈ కొత్త సంవత్సరాన్ని పుస్తక

# ఐఎన్టీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**ఆలేరు ఆర్సీ, డిసెంబరు29(తరంగాలు):** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ముఖ్య అనుబంధ సంఘం, భారత దేశానికి స్వాతంత్రం రాకముందే, కార్మికుల అవసరాల కోసం పుట్టిన కార్మిక సంఘం ఐఎన్టీయుసీ యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ను ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఆలేరు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్,ఎంఏ ఎజాస్, ముదిగొండ శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఐఎన్టీయుసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఐఎన్టీయుసీ పాత్ర చాలా కీలకం అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో నేను ఎప్పుడూ ముందంజలో ఉంటానని ఐఎన్టీయుసీ బలోపేతానికి నా సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు. ఐఎన్టీయుసీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అభినందనీయమని ఆయన కొనియాడారు. ప్రతి కార్మికుడు ఐఎన్టీయుసీలో సభ్యత్వం తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. ఐఎన్టీయుసీ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి మన నియోజకవర్గం కావడం మన నియోజకవర్గ కార్మికులకు వరం లాంటిదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి,ఐఎన్టీయుసీ సీనియర్ నాయకులు ఎగ్గిడి యాదగిరి, ఐఎన్టీయుసీ సిఎస్టి ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ ఇప్ప ప్రభాకర్, నాయకులు బి చంద్రం, జి లింగం, ఎండి మాజీద్, గుర్రం నాగరాజు, కొరుటూరు సిద్ధులు, ఆలేటి వెంకటేష్, సిహెచ్ యాదగిరి మరియు ఐఎన్టీయుసీ 150 మంది కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సంతోష వాతావరణంలో కాలండర్ని ఆవిష్కరించారు.



# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి




**ఆలేరు ఆర్సీ, డిసెంబరు29(తరంగాలు) :** స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామంలో ప్రతి ఒక్కరికి గ్రామ ఆశావర్కర్ల ద్వారా ఇందిరమ్మ లిస్టులో మీ పేరు వచ్చిందని ఫోను చేసి చెప్పడం ఎన్నికల స్టంట్ మాత్రమే. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి. పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక జరగాలి. ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలి. ప్రస్తుతం కూల్చివేతలు, ఎగవేతలు, కరెంటు కోతలు, చిన్నారుల చావులు, కోడెల అమ్మకాలు, అల్లర్లు, అబద్ధాలు, పగలు, ప్రతీకారాలు, దాడులు, దౌర్జన్యాలు, ధర్నాలు, దీక్షలు, ఢిల్లీ టూర్లు, అప్పులు, తప్పులు, డైవర్షన్ పాలిటిక్స్, స్టంట్లు, బూతులు, లూటీలు, కేసులు, అరెస్టులే అనిపిస్తున్నాయి . ప్రజా పాలన అంటూ గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తున్న తీరు ప్రభుత్వానికి తగిన విధానం కాదు. ఇలాగే పాలన కొనసాగిస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు. పాలడుగు గ్రామ శాఖ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, భూత్ అధ్యక్షులు బరిగెల పుల్లయ్య, బరిగెల శేఖర్, ముక్కాముల గణేష్, వెండి రజనీకాంత్, బరిగెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ పొందిన రైతులకు సకాలంలో కొత్త పంట ఋణాలు ఇవ్వాలి





**-టీజీ క్యాబ్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్,డైరెక్టర్లు, అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష**

**-టీజీ క్యాబ్ నూతన క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ**

**హైదరాబాద్,29డిసెంబర్,తరంగాలు:** తెలంగాణ రాష్ట్రంలో రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. టీజీ క్యాబ్ ప్రధాన కార్యాలయంలో చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సహాసోపేతమైన నిర్ణయం తీసుకుని రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ కొంతమేరకు ఆగడం జరిగిందని,ఆధార్ కార్డు తప్పులు బ్యాంకు వివరాలు సరిగా వంటి కారణాలతో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. రుణ మాఫీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న పరిగణలకు తీసుకొని రైతుల కోసం ప్రతి మండలంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. రుణమాఫి కానీ రైతులు రాష్ట్రంలోని అన్ని మండల అగ్రికల్చర్ ఆఫీసులలో దరఖాస్తు చేసుకుంటే ఖచ్చితంగా వారికి కూడా రుణమాఫీ అయ్యేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ ఆగిపోయిన రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇది రైతు ప్రభుత్వం రైతుల క్షేమం కోరే ప్రభుత్వమని అన్నారు. అదేవిధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన రభి పంట రుణాలను విడుదల చేయాలని మరియు పాక్స్ ల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో ఎలాంటి అవకతవకలు జరగకుండా,రైతులకు తగిన ఏర్పాట్లు చేసేలా చూసుకోవాలని ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. అనంతరం టీజీ క్యాబ్ నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్ ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో,టీజీ కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి గోపి,ఐ.ఎ.ఎస్ పి. ఉదయ్ కుమార్,ఐ.ఎ.ఎస్,(ఎఫ్ఎసి) సహకార డైరెక్టర్ ఫర్ కో ఆపరేషన్,రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ అడిషనల్ ఆర్సిఎస్ జి. శ్రీనివాస రావు,టీజీకాబ్ పాలక వర్గ సభ్యులైన హైదరాబాద్ డిసిసిబి అధ్యక్షులు కొత్తకుర్మ సత్తయ్య, ఆదిలాబాద్ డిసిసిబి అధ్యక్షులు అడ్డి భోజా రెడ్డి, ఖమ్మం డిసిసిబి అధ్యక్షులు దొండపాటి వేంకటేశ్వర రావు, మహబూబ్ నగర్ డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,మెదక్ డిసిసిబి అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి,నల్గొండ డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి, నిజామాబాద్ డిసిసిబి అధ్యక్షులు కుంట రమేశ్ రెడ్డి, ప్రొఫెషనల్ డైరెక్టర్ పి. మోహనయ్య,టీజీకాబ్ సీజీఎం టి. జ్యోతి,తదితర అధికారులు పాల్గొన్నారు.



# సర్పంచ్ ఎన్నికలను తలపించిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు





**జఫర్గడ్ డిసెంబర్ 29 (తరంగాలు):** మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల స్థాయిలో జరిగినవి. ఆదివారం స్థానిక వైశ్య సంఘం హాలులో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇట్టి ఎన్నికలు జరిగినవి. మొత్తం 199ఓట్లు ఉండగా,అధ్యక్ష పదవి కోసం అంచూరి యుగందర్ , బజ్జూరి మణికాంత్ ఇరువురు పోటీపడడం జరిగింది. వీరిరువురు హోరా హోరీగా ప్రచారం సైతం చేసుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైనఎన్నికలు మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ ఎన్నికలలో మొత్తం 176 ఓట్లు పోలయ్యాయి. అంచులు యుగంధర్ కు 89 బజ్జూరు మనకాంత్ కు 87 ఓట్లు పోలు అయినట్లు ఎన్నికల అధికారి మాధవి శెట్టి వరూధిని తెలిపారు దీంతో రెండు ఓట్లతో అంచూరి యుగంధర్ గెలుపొందడం జరిగిందని వారు ప్రకటించారు. ఎన్నికల ప్రెసిడెంట్ మాదంశెట్టి వరూధిని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల అధికారులు గన్ను నర్సింలు, బెజగం బిక్షపతి, గంగిశెట్టి అనూజ, జిల్లా యూత్ అద్యక్షులు గజ్జి సంతోష్ కుమార్ , గందే లిరిల్ కుమార్,గంద సోమన్న,శ్రవణ్ కుమార్, పడకంటి రవీందర్, సరభు అంజనేయులు,మశెట్టి వేణుగోపాల్, బెజాగం లక్ష్మి నారాయణ,మరియు ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జాఫర్గడ్ మండల్ ఎలక్షన్ చేశారు.

# వామపక్షాల ఆధ్వర్యంలో నేడు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

**సూర్యాపేటజిల్లా ప్రతినిధి, తరంగాలు**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఈనెల 30వ తేదీన (నేడు) దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని దేశంలోని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వామపక్ష పార్టీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ఎం సి పి ఐ జిల్లా కార్యదర్శి నజీర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటులో అంబేద్కర్ అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రిని వెంటనే భర్తులకు చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై దుర్మార్గంగా మాట్లాడిన హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రజాస్వామికవాదులు అభ్యుదయవాదులు వామపక్ష వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,ములకలపల్లి రాములు,కోట గోపి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు,పిడమర్తి భరత్, సిపిఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలి

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదు పరిశీలించిన హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చాణక్య**





**వరంగల్ ప్రతినిధి,29 డిసెంబర్,తరంగాలు :** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు.ఆదివారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ,తదితర ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆన్లైన్ లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తప్పులు లేకుండా ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలని,సర్వే యాప్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టి కి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు.సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి,జిడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్,శహజాది బేగం, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యుదయ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**కేసముద్రం, డిసెంబర్ 29, (తరంగాలు)** అభ్యుదయ కూరగాయల మరియు పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో మా సంఘంలో 300 మంది రైతు కుటుంబాలకు ఆయురారోగ్యాలతో ఉండి పాడి పంటలు సంపన్నంగా పండాలని కోరారు.అంతేకాకుండా రైతులందరికీ ప్రభుత్వం మద్దతు ద్వారా పొందే విధంగా పంటలు పండాలని ప్రకృతి అనుకూలించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి చాగంటి శ్రీనివాస్,కోశాధికారి ఎలగల బోయిన అనిల్ కుమార్,గౌరవ సలహాదారులు మార్తినేని పాపారావు,డైరెక్టర్స్ ఎలుక రామ్ రెడ్డి,ఆకుల సుధాకర్,పోలేపల్లి యాకుబ్ రెడ్డి,బొగ్గుల యాలాద్రి,కొల్లూరి శ్రీనివాస్,రడం శ్రీనివాస్,కమటం శ్రీధర్,జనిగల అనిల్ కుమార్,బొడ్డు బిక్షం,గంట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షష్టిపూర్తి కార్యక్రమానికి హాజరైన మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్



**కేసముద్రం,డిసెంబర్ 29, (తరంగాలు)** కేసముద్రం మండలంలోనీ హరిహర గార్డెన్ లో 60 వసంతములు నిండిన వోలం పద్మావతి వీరభద్రరావు షష్టిపూర్తి కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ సర్పంచ్ జాటోత్ సుజాత హరీష్ నాయక్ దంపతులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఇదే ఉత్సాహం, ఉత్తేజంగా ఉంటూ ఆయురారోగ్యాలతో నిండునూరేళ్ల జీవించాలని అభిలాషించారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి.

**-వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు.**

**-జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు.**

**-సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**




**సూర్యాపేటజిల్లాబ్యూరో,తరంగాలు** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలనీ, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలనీ, పోలీసు వారి సూచనలు పాటించాలని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు సూచించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం ముఖ్యంగా పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించబడుతాయని, అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**పోలీసుల సూచనలు నిబంధనలు....**

- నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలు రాత్రి 12:30 గంటల వరకు పూర్తి కావాలి. తర్వాత కొనసాగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.
- టపాసులు, డీజే లు నిషేధం.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.
- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.
- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.
- ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం. .
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
- బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
- మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.
- ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్భంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.
- న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.

అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అని ఎస్పి హెచ్చరించారు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలి అని ఎస్పి కోరారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు తక్షణమే చెల్లించాలి

**-తోట రామాంజనేయులు**

**-కార్మికులకు కనీస వేతనాన్ని అందజేయాలి: నిమ్మటూరి రామకృష్ణ**




**పాలేరు ఆర్సీ 29డిసెంబర్ (తరంగాలు)** కూసుమంచి: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్ల, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని, ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన హక్కుల సాధనకై గిరిజనలందరూ ఐక్యంగా ఉద్యమించాలి..

**-భారతీయ గోర్ బంజారా పోరాట సమితి మండల నూతన అధ్యక్షులు బాదావత్ రాందాస్ నాయక్.**



**పాలేరు ఆర్సీ.29డిసెంబర్ (తరంగాలు)** గిరిజన హక్కుల సాధన కై గిరిజనల్ అందరూ ఐక్యంగా ఉద్యమించాలని, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి నూతన అధ్యక్షులు బాదావత్ రాందాస్ నాయక్. ఆదివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భారతీయ గోర్ బంజారా పోరాట సమితి రాష్ట్ర నాయకులు రవిచంద్ర చౌహన్ .ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గ ప్రసాద్ నాయక్, భారతీయ గోర్ బంజారా పోరాట సమితి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ సీతారాం నాయక్, మండలంలో మారుమూల ప్రాంతమైన పడమటి తండా నుండి నన్ను గుర్తించి భారతీయ గోర్ పోరాట సమితి నూతన మండల కమిటీ అధ్యక్షులుగా నియమించారని .వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తానని, మండలంలో గిరిజనులందరకు మౌలిక సదుపాయాల కోసం వారి సమస్యలను గుర్తించి. ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తానని. మండలంలో గోర్ కమ్యూనిటీకి కావలసినటువంటి మౌలిక సదుపాయాలు. పోడుభూమి సమస్యలను, సాగు త్రాగునీటి సమస్యల, పరిష్కారానికి నిరంతరం పనిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ గోర్ బంజారా పోరాట సమితి పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి బానోత్ సీతారాం నాయక్, రాంబాబు నాయక్, అన్వేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# భాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ,ఆర్థిక సహాయం





**-ఆర్థిక సహాయం అందజేసిన ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న**

**వర్ధన్నపేట ప్రతినిధి ,29డిసెంబర్,తరంగాలు:** మృతురాలి కుటుంబాన్ని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకులు చిదుముల్ల అనీఫ్ మాతృమూర్తి చిదుముల్ల బుచ్చమ్మ మరణించగా ఆదివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ మృతురాలి నివాసానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుచ్చిమల్లు, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్, మాజీ ఎంపిటిసి నిరంజన్,నరసింహ చారి,ల్యాబర్తి కాంగ్రెస్ నాయకులు సంకినేని గంగరాజు,బత్తిని (చిన్న) రాజబాబు,కోయేటి కుమార్, చిదుముల్ల నాగరాజు, ముళ్ళపెల్లి నాగరాజు, చిదుముల్ల ఉప్పలయ్య, మారెపల్లి రఘు,తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే కుట్రలో భాగంగానే అంబేద్కర్ పై హోంమంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు...



**-కేంద్ర మంత్రివర్గం హోం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి...**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి..**

**సూర్యాపేట జిల్లాబ్యూరో, తరంగాలు** అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే ఆర్ఎస్ఎస్ బిజెపి కుట్రలో భాగంగానే కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ పక్కన గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలంతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందన్నారు రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న హోంమంత్రి పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో చేస్తున్న జమిలి ఎన్నికల మూలంగా రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని అన్నారు. కులమత విశ్వాసాల పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టిస్తూ పాలను కొనసాగిస్తుందన్నారు. మతోన్మాదానికి మూడ విశ్వాసాలకు మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడినందునే కావాలని బిజెపి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుందని అన్నారు అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంకా అందరికీ అందించలేదని అన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేస్తున్న వారికి యాప్ లో అప్లోడ్ చేసే సందర్భంగా వస్తున్న సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీని పెంచడం కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నేమ్మాది వెంకటేశ్వర్లు,ములకలపల్లి రాములు, నాగారపు పాండు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జే.నరసింహారావు, వీరబోయిన రవి,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,బూర శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి,షేక్ యాకూబ్ బ్రహ్మం,పాండు నాయక్, వట్టేపు సైదులు,అనంత ప్రకాష్,మిట్టగడుపుల ముత్యాలు,బెల్లంకొండ వెంకటేశ్వర్లు బెల్లంకొండ సత్యనారాయణ,ధనియాకుల శ్రీకాంత్,కొప్పుల రజిత, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం

**-క్రీడా రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**-మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్**





**వర్ధన్నపేట ప్రతినిధి ,29డిసెంబర్,తరంగాలు :** గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని బండౌతపురం గ్రామ మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్ అన్నారు.ఆదివారం మండలంలోని బండౌతపురం గ్రామంలో బండౌతపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన మూడు మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి కుమార్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి,స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ దాతలు కాసు భాగ్యలక్ష్మి లక్ష్మణ్,పొనుగోటి దయాకర్ రావు,జగదీశ్వర్ రావు, రాఘవరావు,బత్తిని దశరథం, ఒజ్జల బిక్షపతి,చెంగల సంతోష్,పొనుగోటి చందర్ రావు,టోర్నమెంట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు. ప్రజల గుండెల్లో నిలిచిన నాయకుడు

**మాజీ ఎమ్మెల్యే కందాళ**



**పాలేరు ఆర్పీ 29డిసెంబర్ (తరంగాలు )** నాకు ఊహ తెలిసిన దగ్గర నుండి..ప్రపంచంలో ఒక నాలుగు దేశాలు కూడా తిరిగాను. భారతదేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాలలో ఉన్నాను.కానీ కందల ఉపేందర్ రెడ్డి లాంటి నాయకుడిని మాత్రం ఎక్కడ చూడలేదు.. చాలామంది నాయకులు డైలాగ్లు చెబుతున్నారు. ఇప్పుడు ఉన్న నాయకులు డైలాగులతో సరి పెడుతున్నారు .దండం పెట్టి వెళ్ళిపోతున్నారు. పాలేరు ప్రజలకు ఆదుకున్నటువంటి చరిత్ర మాత్రం ఒక కందళ ఉపేందర్ రెడ్డి మాత్రమే దక్కింది. పాలేరు ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కుటుంబం మొత్తం పాలేరు ప్రజల కోసం పనిచేశారంటే మామూలు విషయం కాదు.ఇప్పుడు అర్థమవుతుంది పాలేరు ప్రజలకు.కందళ లాంటి నాయకుడిని ఓడించినామని. పాలేరు ప్రజలు బాధపడుతున్నారు. జయహెూ కందాళ. పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి.

# టిజి యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) జిల్లాల సర్వసభ్య సమావేశం

**ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 29,(తరంగాలు)** తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (143)వరంగల్ హనుమకొండ జిల్లాల సర్వసభ్య సమావేశం ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలోహనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. జిల్లా అధ్యక్షులుగా కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శి వాంకిడి శ్రీనివాస్, కోశాధికారి రాపేల్లి ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మిట్ట నవనీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నీలం శివ, కోశాధికారి బైరి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడుట కోసం వినతిపత్రం

**-కసిరబోయిన లింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత**





**ఆలేరు ఆర్సీ, డిసెంబరు29(తరంగాలు)**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామం పరిధిలోని శివారులో గల సర్వే నెంబర్ 409 శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రక్కన గల ప్రభుత్వ భూమిని శ్రీ మల్లికార్జున స్వామి గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఆరూరు గ్రామంలోని 409 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని అక్రమదారులు ఆక్రమిస్తానందున అక్రమ దారుల నుండి భూమిని కాపాడుట కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆరూరు గ్రామ శివారులో గల గొర్రెల పెంపకం దారులు గొర్రెలు మేపుకొనుటకు వీలు లేకుండా పక్క భూమి గల వారు అక్రమిస్తున్నందున ఇట్టి భూమిని ఆక్రమణకు గురి కాకుండా చూడాలని గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు కసిర బోయిన లింగయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, గొర్రెల కాపరుల సంఘం ఉపాధ్యక్షుడు జింకల వెంకటేశం, పాల సంఘం చైర్మన్ రెబ్బ సత్తయ్య, తుమ్మల శ్రీనివాస్, బుర్ర శ్రీశైలం, మర్రి అంజయ్య గడ్డల నరసింహ, జినుకల్ అంజయ్య, కడారు ఉప్పలయ్య, పెరబోయిన శివమల్లు, కసరబోయిన చిన్న అంజయ్య, కొత్త నవీన్, కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలువలు పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీళ్లు అందించాలి

**-దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



**దుబ్బాక 29డిసెంబర్,తరంగాలు:**
నేను ఎమ్మెల్యేగా గెలుపొంది సంవత్సరం గడుస్తున్నప్పటికీ నా నియోజకవర్గానికి నయా పైసా నిధులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని స్థానిక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లో నిర్మించినటువంటి మల్లన్న సాగర్ నుండి దుబ్బాక ప్రాంతానికి వచ్చే ప్రధాన కెనాల్ కాల్వ పనులను చెల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డిస్టిక్ మినరల్ డెవలప్మెంట్ సంబంధించింది డిమార్ట్ మల్లన సాగర్ నుంచి వచ్చే నిధులతోటి దుబ్బాక నియోజక వర్గానికి నయా పైసా నిధులు కూడా అధికారులు కలెక్టర్ ఇవ్వడం లేదన్నారు వచ్చే నిధులన్నీ మైనింగ్ రాయల్టీ వస్తుంది ప్రభుత్వానికి అని అన్నారు ఏ ప్రాజెక్టు అయితే ఎక్కడ ఉందో ఎక్కడి నుంచి అయితే డబ్బులు కలెక్షన్ అవుతున్నాయో దానికి పది పైసలు మందము చారాన మందము నిధులు కూడా ఈ ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు నిధులు లేవు ఒక రూపాయి కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు నియోజకవర్గంలో పూర్తిగా రోడ్లన్నీ అధ్వానంగా మారాయి అని అన్నారు దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి కోసం అసెంబ్లీలో కూడా మాట్లాడాను అన్నారు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీతక్క ను మా ఇన్చార్జి కొండ సురేఖను కూడా కలిసిన ఫలితం లేకపోయిందని అన్నారు ఎమ్మెల్యేకు రావలసిన ఐదు కోట్ల నిధులు కూడా ఇంతవరకు మంజూరు చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోకపోతే రానున్న రోజుల్లో గుణపాఠం తప్పదని అన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు..

# పద్మశాలి సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



-మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా దాసరి శ్రీనివాస్



-ప్రధాన కార్యదర్శిగా కాముని కుమారస్వామి



-కోశాధికారిగా బొద్దుల సురేందర్

**-అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులుగా దాసరి శ్రీనివాస్,కాముని కుమార్ స్వామి,బొద్దుల సురేందర్ నియామకం**

**కేసముద్రం,డిసెంబర్ 29, (తరంగాలు)**
కేసముద్రం మండల పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జిల్లా కార్యవర్గం మరియు రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో కేసముద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జరిగింది.మండల అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిగా కాముని కుమారస్వామిని,కోశాధికారిగా బొద్దుల సురేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న,ప్రధాన కార్యదర్శి అల్వాల రామకృష్ణ,కోశాధికారి పెండెం రమేష్ మరియు 18 మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు కేసముద్రం పట్టణ అధ్యక్షుడు చిట్యాల వీరన్న, యువజన అధ్యక్షుడు చలమల్ల కిరణ్, ప్రకాష్, సమ్మయ్య, శ్రీరాములు,రాజేష్ కుమార్, జనార్ధన్, రాజేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# మోసపూరిత సందేశాలకు బలి కావొద్దు




**-వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పంచుకోవద్దు**
**-సెల్ ఫోన్ల వినియోగం పెరగడంతో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి..**
**-ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి**
**-వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు**

**వర్ధన్నపేట ప్రతినిధి, 29డిసెంబర్, తరంగాలు**
సెల్ ఫోన్ ల వినియోగం పెరగడంతో ప్రస్తుతం రోజురోజుకు ఆన్లైన్ మోసాలు,సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి మోసపూరిత సందేశాలకు బలి కావోద్దని వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు సూచించారు.ఆదివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో వర్ధన్నపేట పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు, సెల్ ఫోన్ ల వలన కలిగే అనర్థాలపై వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ
సైబర్ నేరగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి, డబ్బులు కాజేస్తున్నారన్నారు. గతంలో దొంగలు ఇళ్లలో చొరబడి ధనం దోచుకుని వెళ్లేవారని, ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని చెప్పారు.టెక్నాలజీ పరంగా ముందుకు పోతున్నప్పటికీ ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని, జాగ్రత్తగా ఉంటేనే అవి అదుపు చేయడం సులభం అవుతుందన్నారు.ఆన్లైన్ మోసాలకు అడ్డుకట్టవేయడం,ట్రాఫిక్ రూల్స్ పాటించడం, తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మోసపోయినట్లు నిర్ధారణ జరిగితే 1930 నెంబర్ కు సమాచారం ఇచ్చి మోసాన్ని తెలియపరచాలన్నారు. అదేవిధంగా డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసులకు ఎలాంటి సమాచారాన్ని అయినా చేరవేయవచ్చని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలి

**-పులులు సంచరించిన ప్రదేశాలలో పర్యటించి గ్రామస్తులు అధికారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నర్సంపేట ఆర్సి, డిసెంబర్ 29, తరంగాలు:**
డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం నర్సంపేట నియోజకవర్గం లోని నల్లబెల్లి, నర్సంపేట రూరల్ , ఖానాపూర్ మండలాలలో వివిధ గ్రామాలలో పులులు సంచరిస్తున్న,ప్రదేశాలలో గ్రామస్తులతో,అధికారులతో కలిసి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సందర్శించారు .నర్సంపేట నియోజకవర్గం లో గత మూడు రోజులుగా ఖానాపూర్ నర్సంపేట రూరల్ మండలం నల్లబెల్లి మండలాలలో వివిధ గ్రామాలలో కన్నరావుపేట, రుద్రగూడెం, కొండయ్య పల్లి, నర్సంపేట రూరల్ మండలంలోని రాజుపేట, జంగలపల్లి తండా,ఇప్పల తండా గ్రామాలలో , ఖానాపూర్ మండలంలో,డబ్బీర్ పేట,కీర్యతండ గ్రామాలలో పులి సంచారిస్తున్నట్టుగా ఫారెస్ట్ అధికారులు పులుల అడుగులను గుర్తించి, నిర్ధారించారు. పులుల సంచారంతో నియోజకవర్గంలోని గ్రామాలలోని ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. స్థానిక నాయకులతో కలిసి పులులు సంచరిస్తున్న గ్రామాలలో రుద్రాగూడెం,పెద్దతండ, పలిగేనా బొడులో, తిరుగుతూ, గ్రామ ప్రజలకు ధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఎఫ్ ఆర్ ఓ. ఫారెస్ట్ అధికారులతో ఫోన్లో మాట్లాడి,గూగుల్ మ్యాప్,డ్రోన్ కెమెరాల ద్వారా పులుల సంచారాన్ని గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, ఊడుగుల సునీత ప్రవీణ్ గౌడ్. మాజీ వైస్ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు,వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించండి

-గురుకుల పాఠశాలల్లో అదనపు సీట్లు కేటాయించండి
-నసనకోట ఎంజేపి పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేయండి
-ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీకి ఎమ్మెల్యే పరిటల సునీత విజ్ఞప్తి
-వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతను కలసిన ఎంజేపీ సెక్రటరీ కృష్ణమోహన్



**అనంతపురం 29డిసెంబర్,తరంగాలు:** రాప్తాడు నియోజకవర్గంలో గురుకుల పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి ప్రతి తరగతికి అదనపు సీట్లు కేటాయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ జిల్లా పర్యటనలో భాగంగా రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పేరూరు, నసనకోట ఎంజేపి బాల బాలికల పాఠశాలల పరిశీలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆయన వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈసందర్భంగా గురుకుల పాఠశాలల్లో ఉన్న పరిస్థితుల గురించి చర్చించారు. రామగిరి ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతమని..ఈ ప్రాంతంలో రైతులు, కూలీలు ఎక్కువగా ఉన్నారన్నారు. వీరి పిల్లల్ని దూర ప్రాంతాలకు వెళ్లి చదివించే పరిస్థితి ఉండదన్నారు. అందుకే ఎక్కువగా పేరూరు, నసనకోట ఎంజేపి గురుకుల పాఠశాలల మీద ఆధారపడ్డారన్నారు. ఈ నేపథ్యంలో తగినన్ని సీట్లు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వచ్చే ఏడాది నుంచి అదనపు సీట్లు, తరగతులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా నసనకోట ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాల 10వ తరగతి వరకే ఉందన్నారు. 10 తర్వాత చాలా మంది బాలికల్ని దూర ప్రాంతాలకు పంపించలేక చదువు ఆపేస్తున్నారన్నారు. అందుకే ఇక్కడ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తే ఎంతో మందికి ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే ఈ విషయంపై సంబంధిత మంత్రికి వినతిపత్రం ఇవ్వగా ఆ ఫైల్ అదనపు సమాచారం కోసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో ఉన్నట్టు తెలుపుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందజేసి వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కళాశాలను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. మరోవైపు పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని వాటికోసం పూర్తి స్థాయిలో నిధులు వచ్చేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే సునీత చెప్పిన అన్ని అంశాలకు ఎంజేపీ గురుకుల పాఠశాలల సెక్రటరీ కృష్ణ మోహన్ సానుకూలంగా స్పందించారు. సాధ్యాసాధ్యాలు పరిశీలించి.. వీటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# మెదక్ జిల్లా లో మూడవ రోజు సీఎం కప్ క్రీడలు..



**మెదక్,29డిసెంబర్,తరంగాలు:** మెదక్ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలు మూడవ రోజు కూడా కొనసాగాయి. పురుషులకు అవుట్డోర్ స్టేడియంలో మరియు మహిళలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగాయి. మహిళల విభాగం ఫలితాలు .మంచిర్యాలపై వరంగల్ గెలుపు పొందింది. హనుమకొండ పై నిర్మల్ గెలుపొందింది,రంగారెడ్డి పై మెదక్ గెలుపొందింది.సిరిసిల్ల పై మహబూబ్నగర్ గెలుపొందిది,జయశంకర్ భూపాలపల్లి పై జగిత్యాల గెలుపొందింది,ఆసిఫాబాద్పై నిజామాబాద్ గెలుపొందింది,జనగామ పై సిద్దిపేట గెలుపు గెలుపొందినది, మంచిర్యాలపై అదిలాబాద్ గెలుపొందినది,ఈ కార్యక్రమంలో సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, యస్ ఏ టి జి పరిశీలకుడు భరత్ కుమార్, పీడీలు మాధవరెడ్డి, రవి, దేవేందర్ రెడ్డి, రాజేందర్, చంద్రమోహన్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.పురుషుల విభాగంలో ఫలితాలు ఆసిఫాబాద్ పై మహబూబ్నగర్ విజయం సాధించింది, పెద్దపల్లి పై మంచిర్యాల్ విజయం సాధించింది,జగిత్యాల్ పై భద్రాద్రి కొత్తగూడెం విజయం సాధించింది, కరీంనగర్ పై ఆదిలాబాద్ విజయం సాధించింది,నిర్మల్పై వరంగల్ విజయం సాధించింది, నిజామాబాద్ పై హనుమకొండ విజయం సాధించింది,సిద్దిపేట పై మెదక్ విజయం సాధించింది,పెద్దపల్లిపై హైదరాబాద్ విజయం సాధించింది, నల్లగొండ పై రంగారెడ్డి విజయం సాధించింది.

# రోడ్డు పనుల నాణ్యతలో రాజీ పడొద్దు

-కాంట్రాక్టర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన
-రాంనగర్ 80ఫీట్ మార్గంలో జరుగుతున్న రోడ్డు పనులు పరిశీలన
-టీడీపీ అధికారంలోకి వచ్చాకనే రోడ్లకు మోక్షం వస్తోందన్న ఎమ్మెల్యే



**అనంతపురం 29డిసెంబర్,తరంగాలు:** రోడ్డు పనుల నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని కాంట్రాక్టర్లకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం నగరంలోని రాంనగర్ 80ఫీట్ మార్గంలో శ్రీనగర్ కాలనీలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఆయన రోడ్డు వెంబడి మొత్తం పనులు పరిశీలించారు. నాణ్యత విషయం గురించి తెలుసుకున్నారు. అనంతరం కాంట్రాక్టర్లతో మాట్లాడి.. పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారన్నది తెలుసుకున్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వైసీపీ హయాంలో నగరంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా ఉండేవని.. టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రోడ్లకు మహర్దశ వచ్చిందన్నారు. నగరంలో రోడ్లన్నీ మరమ్మతులు చేస్తామని.. నూతన రోడ్లు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపుతున్నామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, తెలుగుయువత నాయకుడు నెట్టమ్ బాలకృష్ణ, టీడీపి డాక్టర్ సెల్ రాష్ట్ర నాయకుడు లక్ష్మీ ప్రసాద్, పంచాయితీరాజ్ ఛాంబర్ నాయకుడు, మాజీ ఎంపిపి ఇస్మాయిల్, టిడిపి నాయకులు గొనుగుంట్ల అమర్, చేరుకుతోట పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దేవస్థానం ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా మంత్రి గ్రీన్ సిగ్నల్..



**29డిసెంబర్, తరంగాలు: మెదక్** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల దేవస్థానం ఇకమీద ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా కాబోతుందని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి విషయమై ఇటీవల ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రతిపాదనలు అందించామని ఇట్టి విషయమై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లు స్పందించి ఏడుపాయల దేవస్థానం ను అతిత్వరలోనే ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ గా తీర్చిదిద్దబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా ఏ+ గ్రేడ్ గా అప్ గ్రేడ్ అవుతే దేవాలయం కు అడీషనల్ కమీషనర్ పోస్టు ఏర్పడడంతో అడీషనల్ కమీషనర్ నియామకం అవుతారని ఆయన అన్నారు. అంతే కాకుండా అడీషనల్ కమీషనర్ ఏడుపాయల దేవస్థానం కు అవుతే అభివృద్ధి మరింత వేగవంతంగా చేసుకోవచ్చునని ఆయన అన్నారు. అడీషనల్ కమీషనర్ తో అభివృద్ధికి సుస్థిర మార్గంగా ఏర్పాటు అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# గ్రానైట్ పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తా...







-గ్రానైట్ పరిశ్రమకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరు...
-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర
-ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్



**ఖమ్మం ప్రతినిధి,29డిసెంబర్, తరంగాలు :** గ్రానైట్ పరిశ్రమకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని,దీని అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానని, ఇందులో పనిచేస్తున్న వారి సంక్షేమానికి ఎల్లవేళలా అండగా ఉంటానని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఈ జిల్లాలోని గనుల నుంచే ఢిల్లీలో ఉన్న పోలీస్ జాతీయ స్మారక మ్యూజియానికి, ఇండియా గేట్ వద్ద నెలకొల్పిన సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి గ్రానైట్ ను అందజేయడం జరిగిందని,ఇది మనందరికి గర్వ కారణమని ఎంపీ రవిచంద్ర వివరించారు.ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర 2025 కేలండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం బైపాస్ రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఎంపీ రవిచంద్ర మాట్లాడారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీ వద్దిరాజుకు అసోసియేషన్ ప్రముఖులు వెంపటి ఉపేందర్, ఎస్కే జానీ, నవీన్ కుమార్, ఫణిశేఖర్ రెడ్డిల నాయకత్వాన పూలుజల్లి ఘన స్వాగతం పలికారు.ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన అసోసియేషన్ ప్రముఖులతో కలిసి భోజనం చేశారు.

# తనకల్లు మండలం రాకువాండ్లపల్లి వద్ద ఉన్న రైస్ గోడౌన్ కి వెళ్ళుదారి

ప్రభుత్వాలు మారుతున్న మారని గిరిజన దళిత బిడ్డలు ఉన్న ప్రాంతాలు



**తనకల్లు 29డిసెంబర్,తరంగాలు:** తనకల్లు మండలం పరాకువాండ్లపల్లి దగ్గర గల ఎస్.ఎల్.ఎన్ ఫ్యాక్టరీ నందు దళిత, గిరిజన ప్రజలు గత 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారు .....గడిచిన 30 సంవత్సరాలలోనూ ఎటువంటి రోడ్డు సౌకర్యం గాని విద్యుత్ సౌకర్యాలు గాని లేవని గ్రామస్తులు వాపోతున్నారు.... అదే ప్రాంతంలో ప్రభుత్వం సివిల్ సప్లై గోడౌన్ ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా చౌక దుకాణాలకు బియ్యాన్ని రవాణా చేయు గోడం ఏర్పాటు చేసినప్పటికీ ఆ గోడౌన్ కి ఎటువంటి రోడ్డు సౌకర్యాన్ని కల్పించకపోవడం గమనార్ధకం..... ఈ విషయాన్ని గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించని అధికారులు....ఇప్పటికైనా అధికారుల స్పందించి అక్కడి నివాసముంటున్న గిరిజన దళిత బిడ్డలకు రోడ్డు మార్గం అదేవిధంగా వీధి దీపాలు కల్పించవలసిందిగా గ్రామస్తులు కోరుతున్నారు

## గురువు శ్రీనివాసాచార్యులుకి నివాళులర్పించిన ఎంపీ రవిచంద్ర





**వరంగల్ ప్రతినిధి, 29డిసెంబర్, తరంగాలు :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన రిటైర్డ్ టీచర్ చించాపట్టణ గోమఠం శ్రీనివాసాచార్యులు ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు.ఈ విషాద వార్త తెలిసిన వెంటనే ఎంపీ రవిచంద్ర తన పెద్దన్న వద్దిరాజు కిషన్ తో కలిసి వెళ్లి శ్రీనివాసాచార్యులు భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.హన్మకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీ గణేష్ రెసిడెన్సీలోని వారి నివాసానికి చేరుకుని స్వర్గీయ శ్రీనివాసాచార్యులు భౌతికకాయంపై పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారుఆయన మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు.ఆయన సతీమణి పద్మావతి,కుమారులు రవిబాబు, హరిబాబు,కుమార్తెలు శశికళ, విజయలక్ష్మీ, వైజయంతిలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.శ్రీనివాసాచార్యులు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు,ఆయన పెద్దన్న కిషన్, వేం రామచంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, జనార్దన్ రావు, ఓం ప్రకాష్ తదితర ప్రముఖులు భగవంతున్ని ప్రార్ధించారు.

## దొడ్డి కొమురయ్యని యువత ఆదర్శంగా తీసుకోవాలి..



**29డిసెంబర్,తరంగాలు:** మునుగోడు నియోజకవర్గం లోని నారాయణపురం మండల మల్లారెడ్డి గూడ గ్రామంలో మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరంఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం కంటెస్టెంట్ ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మొట్టమొదటి తెలంగాణ తొలి అమరుడు వారి యొక్క త్యాగఫలమే నేటి తెలంగాణ మల్లారెడ్డి గూడెం గ్రామంలో దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరం తెలంగాణ జనాభాలో 50 లక్షల కురుమలున్న సామాజిక వర్గం నుంచి చట్టజబల్లో ప్రాతినిథ్యం ఊహించే వరకు ప్రతి ఒక్క కురుమ కంకణ బద్ధులై పని చేయాలని యువత దొడ్డి కొమురయ ని ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లేశం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ,మల్లారెడ్డిగూడెం కురుమ సంఘం నాయకులు , దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కమిటీ సభ్యులు అనేకమంది కురుమ కుల అభిమానులు,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు, ప్రజలందరూ పాల్గొన్నారు

## మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బంగారు శృతి మరియు భాజపా నాయకులు.



**జూబ్లీహిల్స్, 29డిసెంబర్,తరంగాలు:** గాయిత్రి హిల్స్ ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ బూత్ నంబర్ 157 లోని తెలంగాణ రాష్ట్ర బీజేపీ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి నివాసంలో మన్ కి బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ భోజిరెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా లీగల్ సెల్ కో-కన్వీనర్ కస్తూరి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు డివిజన్ ఉపాధ్యక్షులు సుబ్బారావు, శీతల అనిల్ కుమార్, గురు బ్రహ్మ, రాంమోహన్ పాల్గొన్నారు.

# ఉప్పరపల్లిలో వైభవంగా పుష్పాభిషేకం,దివ్య పడిపూజ









**చెన్నారావుపేట,29డిసెంబర్,తరంగాలు:** అయ్యప్ప స్వామి పుష్పాభిషేకం,దివ్య పడిపూజ వైభవంగా నిర్వహించారు.చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శనివారం పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి ఇంటి దగ్గర నుండి అయ్యప్ప స్వాములతో ఆటపాటలతో అయ్యప్పను రామలింగేశ్వర స్వామి దేవాలయంలోకి పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుష్పాభిషేకం దివ్య పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ శ్రీమన్ సి వెంకటేష్ శర్మ హాజరై పుష్పాభిషేకం దివ్య పడిపూజ నిర్వహించారు. బ్రహ్మశ్రీ శ్రీమన్ సి.వెంకటేష్ శర్మ మాట్లాడుతూ ఈ గ్రామానికి మంచి జరగాలని ఆయురారోగ్యాలు, అధిక వర్షాలు వ్యవసాయ పంటలు బాగుండాలని కోరారు.గత 20 సంవత్సరాల నుండి నర్సంపేటలో పల్లెవేట ఆరట మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా తెలంగాణ రాష్ట్రంలోనే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో . పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి,కొల్లూరు వెంకన్న, మంతుర్తి వేణు,తాటికొండ కోటి,తాటికొండ రాకేష్,కుక్కల రవి, ఊడుగుల దీక్షిత్,మర్రి గణేష్ రెడ్డి,సామల సంపత్, ముఖ్య అతిథులుగా సిరికొండ మాధవ శంకర్, సాహప్ప సురేష్,చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించిన









**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**హనుమకొండ,29డిసెంబర్, తరంగాలు:** హనుమకొండ జిల్లా సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు కాశ్మీర్ లో ఇటీవల సబ్ జూనియర్ నేషనల్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ లో ఆరేపల్లె గ్రామానికి చెందిన ఎస్.కే గుల్షన్, బి.లక్ష్మి ప్రసన్న గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్ మెడలో వేసి అభినందించి వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులకు ఏం అవసరం ఉన్న నా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.అనంతరం దిశా న్యూస్ పేపర్ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అదేవిధంగా ఎస్ టు యు టి ఎస్ వారి నూతన సంవత్సర డైరీ నీ ఆవిష్కరించారు.అనంతరం పలుగురు పలు సమస్యల మీద ఎమ్మెల్యే ని కలిసి వినతి పత్రం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఫండ్లలో మహిళా ఇన్వెస్టర్ల జోరు.

### ఏడాదిలో రెండున్నర రెట్లు పెరిగిన సంఖ్య



దేశీయ మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీలో మహిళా పెట్టుబడిదారులు భారీగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరంలో చిన్న, మధ్యస్థాయి నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు ఫండ్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారని, గడిచిన ఏడాదికాలంలో వీరి సంఖ్య రెండున్నర రెట్లు పెరిగినట్లు ఆన్‌లైన్ బ్రోకరేజ్ సంస్థ గ్రోవ్ తెలిపింది. మహిళల్లో ఆర్థిక స్వావలంభన పెరుగుతున్నదని, ముఖ్యంగా పట్టణ, అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలతోపాటు చిన్న స్థాయి నగరాల్లో సైతం 140 శాతం పెరిగిందని, దీంతో వీరు ఈక్విటీ మార్కెట్లతోపాటు ఎంఎఫ్ మార్కెట్లలో విరివిగా పెట్టుబడులు పెడుతున్నట్లు వెల్లడించింది. మిగతా రంగాలకు దూరంగా ఉంటున్న మహిళలు..ఈక్విటీ, ఫండ్లలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నట్లు, ఈ ఏడాది కోటి మందికి పైకి చేరుకున్నారని గ్రోవ్ కో-ఫౌండర్, సీఈవో లలిత్ కేశ్రా తెలిపారు గడిచిన ఏడాదికాలంలో మెట్రో, టైర్-1,2,3 నగరాల్లో ఫండ్లలో పెట్టుబడులు పెట్టే మహిళలు 100 శాతం చొప్పున పెరిగారు. నగరాల వారీగా చూస్తే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, పూణె, లక్నో, అహ్మదాబాద్, జైపూర్ వంటి మెట్రో నగరాల నుంచి అత్యధిక మంది మహిళలు మ్యూచువల్ ఫండ్లలో ఇన్వెస్ట్ చేశారు. అలాగే పురుషుల కంటే సిప్‌లలో మహిళలు అత్యధికంగా పెట్టుబడులు పెట్టడం విశేషం. ఈ ఏడాది మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీ ఏయూఎం రూ.17 లక్షల కోట్ల మేర పెరిగిందని ఆంఫీ తెలిపింది. డిసెంబర్ 2023లో రూ.50.79 లక్షల కోట్లుగా ఉన్న ఫండ్ ఆస్తుల విలువ ప్రస్తుతం రూ.68 లక్షల కోట్లకు చేరుకున్నది. అలాగే గత నెలలో దేశీయ స్టాక్ మార్కెట్లో కొత్తగా 42.76 లక్షల మంది చేరారు. అలాగే గడిచిన నాలుగేండ్లుగా ప్రతియేటా 3 కోట్ల డీమ్యాట్ ఖాతాలు ప్రారంభిస్తున్నారు.

## అదిరిపోయే లుక్‌లో మారుతి కొత్త కార్లు.. 2025లో వచ్చేస్తున్నాయి

### 2025లో నాలుగు కార్లను విడుదల చేయనున్న సంస్థ

కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నది. ఇప్పటికే కొనుగోలుదారులను ఆకట్టుకోవడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్న సంస్థ..కొత్త ఏడాదిలో నయా మాడళ్లను విడుదల చేయబోతున్నది. ఢిల్లీ వేదికగా జరగనున్న వాహన పండుగలో ఈ కొత్త మాడళ్లను ప్రదర్శిస్తున్నది. వీటిలో తొలి ఎలక్ట్రిక్ వాహనంతోపాటు మూడు ఎస్‌యూవీ మాడళ్లు ఉన్నాయి.



**వీటి వివరాలు..**

మారుతి ఈ-విటారా:దేశీయంగా ఈవీ కార్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని మారుతి కూడా ఈ మాడళ్లను విడుదల చేయడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో 17 నుంచి 22 వరకు ఢిల్లీలో జరుగుతున్న భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో తన తొలి ఈ-విటారాను ప్రదర్శించబోతున్నట్లు తెలుస్తున్నది. 49 కిలోవాట్లు, 61 కిలోవాట్ల బ్యాటరీ సామర్థ్యంతో రూపొందించిన ఈ కారు ధర రూ.22 లక్షల స్థాయిలో ఉంటుందని అంచనా. సింగిల్ చార్జింగ్‌తో 550 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.25 ఇంచుల టచ్‌స్క్రీన్ ఇన్ఫోసిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లు, టైర్ ప్రెషర్ మానిటరింగ్ సిస్టమ్, 360-డిగ్రీల కెమెరా వంటి ఫీచర్స్ ఉన్నాయి.

**నయా గ్రాండ్ విటారా**

కాంప్యాక్ట్ ఎస్‌యూవీ సెగ్మెంట్‌ను మరింత బలోపేతం చేయడానికి నయా గ్రాండ్ విటారాను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. వచ్చే ఏడాది జూన్‌లో ప్రవేశపెట్టనున్న ఈ కారును సరికొత్తగా తీర్చిదిద్దినట్లు,ముఖ్యంగా ఇంటీరియర్ డిజైనింగ్, డ్యాష్‌బోర్డ్, ఐదు-ఏడుగురు కూర్చోవడానికి విధంగా డిజైన్ చేసింది.

**కొత్త బాలెనో**

ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ బాలెనోను మరింత ఆధునీకరించి విడుదల చేయడానికి సిద్ధమైంది మారుతి. మార్చి నెలలో అందుబాటులోకి రానున్న ఈ కారులో అతిపెద్ద టచ్‌స్క్రీన్, ఫుల్ డిజిటల్ డ్రైవర్ డిస్‌ప్లే,సింగిల్-ప్యాన్ సన్‌రూఫ్, వైర్‌లెస్ ఫోన్ చార్జర్, టైర్-ప్రెషర్ మానటరింగ్ సిస్టమ్, ఆరు ఎయిర్‌బ్యాగ్‌లతో తీర్చిదిద్దింది.

**అప్‌గ్రేడ్ బ్రెజ్జా**

మూడేండ్ల క్రితం అందుబాటులోకి తీసుకొచ్చిన బ్రెజ్జాను మళ్లీ ఆధునీకరించి మార్కెట్లో విడుదల చేయబోతున్నది సంస్థ. స్కోడా కైలాక్, కియా సైరోస్‌ల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవడానికి ఈ నయా మాడల్‌ను తెస్తున్నది.

## ప్రీమియం కార్లపై పెరుగుతున్న మోజు..!

కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందునా స్పేసియస్‌గా ఉండే ఎస్ యూవీ కార్లతోపాటు లగ్జరీ కార్ల పైనా మోజు పారేసుకుంటున్నారు. 2024లో ప్రతి గంటకు ఆరు రూ.50 లక్షలపై చిలుకు ధర గల లగ్జరీ కార్లు కొనుగోలు చేశారు. ఐదేండ్ల క్రితం గంటకు రెండు లగ్జరీ కార్లు మాత్రమే అమ్ముడయ్యేవి. సంపన్న వినియోగదారుల పునాది క్రమంగా పెరుగుతుండటంతో ప్రీమియం కార్లకు గిరాకీ పెరుగుతోంది. లగ్జరీ కార్లకు పెరుగుతున్న



డిమాండ్‌ను గమనించిన కార్ల తయారీ సంస్థలు 2025లో రెండు డజన్లకు పైగా కొత్త మోడల్ కార్లను ఆవిష్కరించేందుకు సిద్ధం చేసుకుంటున్నాయి. బేస్ పెరుగుతున్నా కొద్దీ.. 50 వేల కార్లు అమ్ముడవుతాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## బీసీసీఐ నుంచి కాసుల వర్షం.. భారీ రివార్డ్ అందుకోనున్న నితీష్ రెడ్డి.. ఎంతంటే?

భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న 4వ టెస్టులో నితీష్ కుమార్ రెడ్డి తన తొలి సెంచరీని నమోదు చేశాడు. భారత జట్టు కష్ట సమయంలో 8వ బ్యాట్స్‌మెన్‌గా రంగంలోకి దిగిన నితీష్ కుమార్ రెడ్డి దూకుడుగా బ్యాటింగ్ చేసి సెంచరీ నమోదు చేశాడు. నితీష్ కుమార్ రెడ్డి సెంచరీ తర్వాత ఆయనపై కాసుల వర్షం కురుస్తోంది. సమాచారం మేరకు నితీష్ కుమార్ రెడ్డికి ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ 25 లక్షల రూపాయల ప్రైజ్ మనీ ప్రకటించింది.



**బహుమతిగా రూ.25 లక్షలు..**

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న 4వ టెస్టు మూడో రోజు ఆట ముగిసే సమయానికి నితీష్ 105 పరుగులతో అజేయంగా నిలిచిన అనంతరం ఆంధ్రా క్రికెట్ సంఘం అధ్యక్షుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ.. ఆంధ్రాకు చెందిన కుర్రాడు టీ20, టెస్టు మ్యాచ్‌లకు ఎంపిక కావడం గొప్ప విషయం. మనీగా రూ.25 లక్షలు ఇవ్వనుంది అంటూ ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ నితీష్ రెడ్డికి ప్రైజ్ ప్రకటించాడు.

## నిలువరించారు.. నిలుస్తారా?

-భారత్ ఎదుట భారీ లక్ష్యం
-రెండో ఇన్నింగ్స్‌లో ఆసీస్ 228/9
-కంగారూల ఆధిక్యం 333
-మెరిసిన బుమ్రా, సిరాజ్

జస్ప్రీత్ బుమ్రా వర్సెస్ ఆస్ట్రేలియాగా సాగుతున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో భారత పేసర్ మరోసారి అద్భుత స్పెల్‌తో మ్యాజిక్ చేయడంతో బాక్సింగ్ డే టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కంగారూలు తోకముడిచారు. బుమ్రా (4/56) మరోసారి విజృంభించగా మహ్మద్ సిరాజ్ (3/66) కూడా అతడికి అండగా నిలవడంతో రెండో ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 228/9 పరుగులు చేసింది. ప్రస్తుతం ఆ జట్టు ఆధిక్యం 333 పరుగులుగా ఉంది. టాపార్డర్, మిడిలార్డర్ పనిపట్టిన బౌలర్లు.. ఆఖరి వరుస బ్యాటర్లు నాథన్ లియాన్ (54



బంతుల్లో 41 నాటౌట్, 5 ఫోర్లు), స్కాట్ బొలాండ్ (65 బంతుల్లో 10 నాటౌట్, 1 ఫోర్) వికెట్ తీయలేక చతికిలపడ్డారు. ఈ ఇద్దరూ పదో వికెట్‌కు అజేయంగా 55 పరుగులు జోడించి ఆసీస్ ఆధిక్యాన్ని 330 పరుగుల మార్కును దాటించారు. ఆట ఆఖరిరోజైన సోమవారం ఈ ఇద్దరినీ త్వరగా ఔట్ చేసి ఛేదనను భారత్ ఏ మేరకు విజయవంతం చేయగలుగుతుందనేది ఆసక్తికరం. 2021లో ఇదే కంగారూలతో ప్రఖ్యాత గబ్బా వేదికగా జరిగిన చివరి టెస్టులో 329 పరుగులను ఛేదించి సిరీస్‌ను దక్కించుకున్న భారత్.. ఆ మ్యాజిక్‌ను రీక్రియేట్ చేస్తే మెల్‌బోర్న్ మన సొంతమవడం పక్కా! కానీ నాలుగో రోజు ఆటలో బంతి శరీరం మీదకు దూసుకురావడం, పిచ్‌పై అస్థిరమైన బౌన్స్‌తో చివరి రోజు ఆసీస్ పేస్ దళం నుంచి భారత బ్యాటర్లకు తిప్పలు తప్పకపోవచ్చు

# స్పోర్ట్స్

## కపిల్ దేవ్ రికార్డ్ చిత్తు చేసిన బుమ్రా



ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా సరికొత్త ఘనత సాధించాడు. టెస్టు క్రికెట్‌లో 200 వికెట్లు పూర్తి చేసిన బుమ్రా, అత్యంత వేగంగా 200 వికెట్లు తీసిన భారత ఫాస్ట్ బౌలర్‌గా నిలిచాడు. బుమ్రా కేవలం 49 టెస్టుల్లోనే ఈ ఘనత సాధించాడు. గతంలో ఈ రికార్డు 50 టెస్టు మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించిన గొప్ప బౌలర్ కపిల్ దేవ్ పేరిట ఉంది. బుమ్రా సాధించిన ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న ఈ నాలుగో మ్యాచ్‌లో బుమ్రా 3 వికెట్లు తీశాడు.

**ఆస్ట్రేలియాపై ప్రదర్శన**

ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ టెస్టు మ్యాచ్‌లో బుమ్రా తన అదిరిపోయే బౌలింగ్‌తో ప్రత్యర్థి ఆటగాళ్లను ఇబ్బందుల్లో పడేశాడు. ఈ క్రమంలో మ్యాచ్ ప్రారంభ సెషన్‌లోనే రెండు కీలకమైన వికెట్లు పడగొట్టి టీమ్ ఇండియాను పటిష్టమైన స్థితిలో నిలిపాడు. బాక్సింగ్ డే టెస్ట్ మ్యాచ్‌లో జస్ప్రీత్ బుమ్రా ట్రావిస్ హెడ్ వికెట్ తీసిన వెంటనే, ఇది ఆయన టెస్ట్ కెరీర్‌లో 200వ వికెట్ తీయగా, టెస్ట్ క్రికెట్ చరిత్రలో తక్కువ సగటుతో 200 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా కూడా బుమ్రా నిలిచాడు




# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చిన దిల్ రాజు

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం వచ్చేసింది. 'గేమ్ ఛేంజర్ ట్రైలర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు నిర్మాత దిల్ రాజు గుడ్ న్యూస్ చెప్పాడు. ఈ మూవీ ట్రైలర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 01న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బృందావన కాలనీలోని వజ్రా మైదానంలో 256 అడుగుల రామ్‌చరణ్ భారీ కటౌట్ ఏర్పాటు చేశారు అభిమానులు. అయితే ఈ కటౌట్ లాంఛ్ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చాడు దిల్ రాజు. ఈ సందర్భంగానే మూవీ ట్రైలర్ జనవరి 01న రాబోతుంది వెయిట్ చేయండి అంటూ చెప్పుకోచ్చాడు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు పాటలను విడుదల చేయగా.. సూపర్ రెస్పాన్స్‌తో దూసుకుపోతున్నాయి. ఈ నేపథ్యంలోనే ట్రైలర్ కోసం వెయిట్ చేస్తున్నారు అభిమానులు.

## గ్లామర్ లుక్స్ తో మెస్మరైజ్ చేస్తోన్న టాలీవుడ్ హీరోయిన్..



తెలుగులో అతి తక్కువ సమయంలోనే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. అందం, అభినయంతో ప్రేక్షకులకు దగ్గరైన ఆ వయ్యారి. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైంది. ఇద్దరు పిల్లలకు తల్లిగా ప్రస్తుతం ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తుంది టాలీవుడ్ బాపుబొమ్మ ప్రణీత సుభాష్. బావ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత మరికొన్ని చిత్రాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ బ్యూటీకి సరైన బ్రేక్ రాలేదుకన్నడకు చెందిన ఈ ముద్దుగుమ్మ.. 2010లో అటు కన్నడ.. ఇటు తెలుగు సినిమాల్లో ఒకేసారి నటించింది. తెలుగు, తమిళం, కన్నడలో బ్యాక్ టూ బ్యాక్ ఆఫర్స్ అందుకుంది.తెలుగులో పవన్ కళ్యాణ్ సరసన అత్తారింటికి దారేది సినిమాతో భారీగా పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ఆ తర్వాత కెరీర్ మంచి ఫాంలో ఉన్నప్పుడే తన స్నేహితుడు నితిన్ రాజును 2021లో పెళ్లి చేసుకుంది.పెళ్లి తర్వాత సినిమాలకు పూర్తిగా దూరమయ్యింది. ప్రణీత, నితిన్ రాజు దంపతులకు పాప, బాబు ఉన్నారు. ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటున్న ప్రణీత.. గ్లామర్ ఫోజులతో మతిపోగొడుతుంది.

## విశ్వక్‌సేన్ మాస్ స్టైల్..



### లైలా నుంచి సోను మోడల్ వీడియో సాంగ్

టాలీవుడ్ యాక్టర్ విశ్వక్‌సేన్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి రామ్ నారాయణ్ (డెబ్యూ) దర్శకత్వం వహిస్తున్న 12. లైలా టైటిల్‌తో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తుంది. ఇటీవలే విడుదల తేదీని ప్రకటిస్తూ కొత్త లుక్ కూడా విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో స్టైలిష్ గాగుల్స్‌లో డ్యుయల్ ప్యాంట్‌తో ట్రెండీగా కనిపిస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు.తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. నారాయణన్ రవిశంకర్, రేష్మ శ్యామ్ పాడారు. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ఈ పాటను విశ్వక్ సేన్ స్వయంగా రాయడం విశేషం. ఈ మూవీని వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. లైలా తొలి గులాబి న్యూఇయర్ 2025కు రాబోతుంది. ఈ వాలెంటైన్స్ డేకు ఎంటర్‌టైనింగ్ బ్లాస్ట్ ఉండబోతుందంటూ విడుదల చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆకాంక్ష శర్మ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తనిష్క్ బాగ్చి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.






## అలా పిలవకండి.. పవన్ అభిమానులకు 'ఓజీ' టీమ్ రిక్వెస్ట్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రీసెంట్‌గా తన అభిమానుల మీద అసహనం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్‌లోని కడప రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాలివీడు ఎంపీడీఓ జవహర్ బాబుని శనివారం పవన్ కళ్యాణ్ పరామర్శించిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా.. అతని అభిమానులు ఓజీ.. ఓజీ.. ఓజీ.. సీఎం.. సీఎం అని పిలవడం మొదలుపెట్టారు. దీంతో అసహనానికి గురైన పవన్ కళ్యాన్.. అభిమానులను ఉద్దేశించి.. మీకు ఎక్కడ ఏం స్లోగన్ ఇవ్వాలో కూడా తెలియకపోతే ఎలా అయ్యా.. పక్కకి వెళ్లండి అంటూ అసహ్యించుకున్నాడు. దీంతో ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఈ విషయంపై తాజాగా ఓజీ టీం స్పందిస్తూ.. అభిమానులు ఓజీ అని పవన్‌ని పిలవద్దంటూ రిక్వెస్ట్ చేసింది.

## కిరణ్ అబ్బవరం 'దిల్ రుబా' టీజర్‌కి ముహూర్తం ఫిక్స్

'క' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న యువ నటుడు కిరణ్ అబ్బవరం ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెడుతున్నాడు. ఇప్పటికే క సినిమాకి సీక్వెల్ తీసే పనిలో ఉన్న కిరణ్ మరో సినిమాను విడుదలకు సిద్ధం చేశాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'దిల్ రుబా' . ఈ సినిమాకి విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తుండగా.. రవి, జోజో, జోస్, రాకేష్ రెడ్డి నిర్మిస్తున్నారు.ఇటీవల షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌ను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ మూవీ టీజర్‌ను న్యూ ఇయర్ కానుకగా.. జనవరి 03న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం వెల్లడించింది. మరోవైపు ఈ సినిమాను ఫిబ్రవరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com